### కావూరి హిల్స్‌లో ఆక్రమణ కూల్చివేత

హైదరాబాద్,సెప్టెంబర్23:హైదరాబాద్‌లో హైడ్రా ఆక్రమణల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది. కావూరి హిల్స్‌లోని పార్కు ప్రాంతంలో ఆక్రమణలను అధికారులు తొలగించారు. పార్కులో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అకాడమీపై గత కొంతకాలంగా కావూరి హిల్స్ అసోసియేషన్ ఫిర్యాదు చేస్తోంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం అకాడమీ నిర్మాణాలను తొలగించారు. అనంతరం అక్కడ కావూరి హిల్స్ పార్కు అని బోర్డు ఏర్పాటు చేశారు. మరోవైపు దీనిపై స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు స్పందించారు. కావూరి హిల్స్ అసోసియేషన్ తమకు 25 ఏళ్లకు లీజుకు ఇచ్చిందన్నారు. ఆ గడువు ముగియక ముందే నిర్మాణాలను అన్యాయంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కోర్టు ఆదేశాలతో అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.


# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :186 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 24-09-2024 | పేజీలు:4 వెల: 2.00


## గాంధీ ఆస్పత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత




హైదరాబాద్,సెప్టెంబర్23: హైదరాబాద్ గాంధీ దవాఖాన వద్ద తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. దవాఖానలో పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్యతోపాటు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, మాగంటి గోపీనాథ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడినుంచి తరలించారు. పోలీసు వాహనాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు. గాంధీ సహా రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల అధ్వాన పరిస్థితిని అధ్యయనం చేసేందుకు రాజయ్య నేతృత్వంలో బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని నియమించిన విషయం తెలిసిందే. సోమవారం నుంచి నిపుణులైన డాక్టర్లతో కూడిన త్రిసభ్య కమిటీ క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభించింది. ఇందులో భాగంగా గాంధీ దవాఖానను పరిశీలించాల్సి ఉన్నది. అయితే కమిటీ పర్యటనను కాంగ్రెస్ సర్కార్ అడ్డుకున్నది. రాజయ్య సహా కమిటీ సభ్యులైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే సంజయ్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అనేక నిర్బంధాల నడుమ గాంధీ దవాఖానకు చేరుకున్న కమిటీ సభ్యులతోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు.

మరోవైపు జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో నుంచి బయటకు రాకుండా భారీగా పోలీసులు మోహరించారు. ఇదిలావుంటే గాంధీ ఆస్పత్రి వద్ద బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడాన్ని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. ప్రభుత్వాస్పత్రుల్లో ఉన్న పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్లిన త్రిసభ్య కమిటీ సభ్యులను అరెస్ట్ చేయటమా.. అసలు ప్రభుత్వానికి ఎందుకంత భయం.. కమిటీ తన పని తాను చేసుకొని పోతే నిజం బయటపడుతుందనా.. అసమర్థ చేతగాని ప్రభుత్వం అసలు రంగు బయట పడుతుందనా అంటూ ట్వీట్ చేశారు..నిజంగా ప్రభుత్వం ఏమీ దాచటం లేదంటే బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని దర్యాప్తు చేయనివ్వండి. కమిటీ నివేదిక ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలుస్తాయి. ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి సూచనలు అందుతాయి. కానీ ముఖ్యమంత్రి మాత్రం అవేవి జరగవద్దన్న ఇగోతో వ్యవహరిస్తున్నాడు. తెలంగాణ ప్రజల జీవితాలతో సీఎం చెలగాటం ఆడుతున్నాడు. ఇలాంటి పిచ్చి పనులను సీఎం మానేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.కాగా.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు బీఆర్ఎస్ త్రీ మెన్ కమిటీని నియమించింది. ఈరోజు ఉదయం 10 గంటలకు గాంధీ ఆస్పత్రికి బీఆర్ఎస్ నేతలు తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే సంజయ్, మెతుకు ఆనంద్ వెళ్లాల్సింది. అయితే ముందుగానే అప్రమత్తమైన పోలీసులు కమిటీ మెంబర్స్‌ను హౌజ్ అరెస్ట్ చేశారు. తమను పోలీసులు అడ్డుకుంటున్నారని, హౌజ్ అరెస్టులు చేస్తున్నారని బీఆర్ఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులు ఆరోపించారు. . వికారాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. త్రిసభ్య కమిటీలో ఆనంద్ సభ్యుడిగా ఉన్నారు. గాంధీ ఆసుపత్రికి వెళ్లనీయకుండా ఆనంద్‌ను పోలీసులు ఇంట్లోనే ఉంచారు. విషయం తెలిసిన కార్యకర్తలు భారీగా ఆనంద్ ఇంటి వద్దకు చేరుకుంటున్నారు. ఇంట్లోకి పోలీసులు వెళ్లకుండా కార్యకర్తలు అడ్డంగా కూర్చున్నారు. మరోవైపు ఆనంద్ ఇంటి చుట్టూ పోలీసులు పహారాకాసారు.

## కాంగ్రెస్ సర్కార్‌కు కూల్చివేతలు తప్పా.. పూడ్చివేతలు రాదా?

హైదరాబాద్,కాంగ్రెస్ సర్కార్‌కు కూల్చివేతలు తప్పా.. పూడ్చివేతలు రాదా? అని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైఫల్యం వల్ల ఎండిపోతున్న పంట పొలాలపై తెలంగాణ భవన్ లో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాలపున సముద్రామున్న చేపపిల్లలు నీటి కేడ్చినట్టు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఖమ్మం జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయ్ అని మండిపడ్డారు. 22 రోజులైన కాల్వకు గండి పూడ్చుడం చాతకాగ.. రైతుల పొలాలు ఎండ పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు కృష్ణనది నిండు కుండలా ఉందన్నారు. సాగర్ లో నీరున్న పంటలన్నీ ఎండిపోతున్నాయ్ అన్నారు. పాలేరు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లో రైతులు ఎన్ఎస్పీ ఆఫీసులను రైతులు ముట్టడిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా ధర్నా చేస్తున్న ప్రభుత్వం నిద్రపోతున్నదన్నారు. గతేడాది నీరు లేక పొలాలు ఎండిపోయాయ్ అని గుర్తు చేశారు. ఈసారి పుష్కలంగా వర్షాలు పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్నారు.జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉండి కూడా గండిపడిన కాల్వ పక్క నుంచే వెళ్తున్నారన్నారు. 22 రోజులైనా గండిపూడ్చాలని సోయిలేదా? అని ప్రశ్నించారు. ఆకాశాన్ని దించుతాం, సూర్యుని వంచుతాం అనే డైలాగులు కొడుతున్న రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు.. కాల్వ గండి పూడ్చుడం చాతకాదా? అని మండిపడ్డారు. 9 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే.. 3 లక్షల ఎకరాల పంటలు ఎండబెడతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్‌కు కూల్చివేతలు తప్పా పూడ్చివేతలు రాదా? అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టడం వచ్చుగానీ.. రైతులకు నీరు ఇవ్వడం రాదా? అన్నారు. కాంగ్రెస్‌కు రైతుల పట్ల జాలి, దయా లేవాఅని మండిపడ్డారు. వరదల్లో కొట్టుకుపోయిన పంటలకు నష్టం పరిహారం ఇవ్వరా? కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు కన్నీళ్లు తూడ్చుడం కాదు.. కన్నీళ్లు పెట్టిస్తుందన్నారు. ఎకరాకు 25వేలు సాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. వరద నష్టం వల్ల సాగర్ పరివాకం ప్రాంతాల్లో వల్ల 60వేల ఎకరాలు, కాంగ్రెస్ నిర్వాకం వల్ల లక్ష ఎకరాలు పోయినట్లు ప్రాథమిక అంచనా అన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ నీరు ఇచ్చినా పంటలు చేతికొచ్చే పరిస్థితులు లేవన్నారు. ఆగస్టు 15వ తేదీ ముఖ్యమంత్రి రేవంత్ ఖమ్మం జిల్లాలో సీతారామా ప్రాజెక్టు ప్రారంభించి, సీఎం, మంత్రులు డైలాగులు కొట్టిండ్రు అన్నారు. 70 రోజుల్లో ప్రాజెక్టును పూర్తి చేశామని గొప్పలు చెప్పుకున్నారు. సీతారామా ప్రాజెక్టు ద్వారా దిగువన ఉన్న పాలేరుకు నీరు ఎందుకు ఇవ్వట్లేదన్నారు. పనులు పూర్తికాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామస్వామి మీద ఒట్టు పెట్టి.. మాట తప్పారని మండిపడ్డారు. దేవుడా



రామచంద్రస్వామి ముఖ్యమంత్రిని క్షమించు, ఖమ్మం జిల్లా రైతులను కాపాడు అన్నారు. ఖమ్మ జిల్లా రైతులు ఏం పాపం చేశారు. 9మందిని గెలిపిచడం వాళ్ల తప్పు? అని మండిపడ్డారు. వరదల్లో కొట్టుకుపోయిన ఇళ్లకు నష్ట పరిహారం ఇవ్వరా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున మేం ఖమ్మం జిల్లాకు వెళ్తాం.. రైతులకు మనోధైర్యం చెబుతామన్నారు. ట్యాంకర్లు, జనరేటర్లు పెట్టుకొని పంటలు తడుపుకొంటున్నారని అన్నారు. దాడులకు బీఆర్ఎస్ ఏనాడు భయపడమన్నారు. వరద బాధితులను పరామర్శించేందుకు మాపై దాడులు చేసింద్రు.. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదు.పోలీసులు అతి ఉత్సాహం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏం జరిగిందో మనం చూసామన్నారు. పోలీసు అధికారులు చట్టాలకు లోబడి పనిచేయాలి ప్రభుత్వాలకు లోబడి కాదన్నారు. ప్రభుత్వ వైఫల్వాలు డైవర్ట్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాతో హైడ్రామా చేస్తుండ్రు అన్నారు. లక్షల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోతుంటే, లక్షల మంది డెంగ్యూ చికెన్ గునియా విశ్వవిరాలతో బాధపడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను డైవర్ట్ చేసేందుకు హైడ్రా పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. రాష్ట్రంలో గుండాయిజం పెరిగిపోయింది.. అత్యాచారాలు నిత్యకృత్యం అయ్యాయని తెలిపారు. రేవంత్ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో రెండు వేల అత్యాచారాలు జరిగాయన్నారు. హైదరాబాద్, దేవరకద్రలో నిన్న ఒక రోజే రెండు అత్యాచారాలు జరిగాయన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిపై ఇండిమీదికి నిన్న రాత్రి కాంగ్రెస్ గుండాలు దాడి చేశారన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారి ఇంటి మీద జరిగిన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ దాడికి బాధ్యత వహించాలన్నారు. రాత్రిపూట ఇంటి ముందు పటాకులు పేల్చి, తలుపులు తీయించి మరీ దాడులు చేసింద్రు. దాడికి సంబంధించిన విజువల్స్ ఉన్నాయన్నారు. పోలీసులు పట్టించుకోవడం లేదు.. దాడికి పాల్పడిన వారిపై వెంటనే డీజీపీ చర్యలు తీసుకోవాలన్నారు.

## తిరుమల ఆలయంలో శాంతిహోమం

తిరుమల,సెప్టెంబర్23: శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం నిర్వహించారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంతో అపచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మహా శాంతియాగం చేపట్టారు. పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా హోమం పూర్తి అయ్యింది. సోమవారం రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహాశాంతి యాగాన్ని నిర్వహించారు. ఆలయంలోని యాగశాలలో ఆగమ పండితులు, అర్చకులు హోమం నిర్వహించారు. ముందుగా మహాశాంతి యాగం, వాస్తూ హోమం నిర్వహణ జరిగింది.కాగా శ్రీవారికి నిర్వహించే ఆర్జితసేవలకు ఆటంకం కలగకుండా ఒక్కరోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయించారు. ప్రస్తుతం మహాశాంతియాగం ముగియగా.. పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంతో పాటు వకుళ మాత పోటు, లడ్డు పోటు, బూందీ పోటు, ప్రసాద విక్రయశాలల్లో అర్చకులు సంప్రోక్షణ చేపట్టారు. ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం తితిదే ఈవో శ్యామలరా వు, ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామి వారికి మహానైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం చేశాం. పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశాం. లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలొద్దు. పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయింది. మార్చిన నెయ్యితోనే ఆ తర్వాత ప్రసాదాలు తయారుచేశాం. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతిహోమం,



ప్రోక్షణతో తొలగుతాయని వేణుగోపాల దీక్షితులు అన్నారు. తిరుమలలో కలకలం రేపిన కల్తీ నెయ్యి దోషాన్ని గత నెల ఆగస్టులో సంప్రోక్షణతో పోగొట్టామని, భక్తులు ఎవరూ ఆందోళన చెందవద్దని టీటీడీ కార్యనిర్వహణాధికారి శ్యామలరావు వెల్లడించారు. తిరుమల ఆలయంలో నిర్వహించే అనేక కార్యక్రమాల్లో తెలుసో తెలియక జరిగే దోష నివారణకు ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తాం. ఇందులో భాగంగా ఆగస్టులోనే ఆలయంలో అన్న ప్రసాదపోటు, లడ్డూ పోటులో సంప్రోక్షణ చేశాం. అందులోని కృష్ణస్వామి మూర్తులకు పవిత్రాలను సమర్పించాం. కల్తీ నెయ్యి వలన ఏమైనా దోషాలు ఉండుంటే కూడా తొలగిపోయాయి. అయినప్పటికీ భక్తుల్లో నెలకొన్న ఆందోళన దృష్ట్యా ఆగమశాస్త్ర పండితులు, పెద్దజియ్యంగార్లను సంప్రదించిన తర్వాత సీఎం చంద్రబాబు శ్రీవారి ఆలయంలో ఒకరోజు శాంతి హోమం నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు శాంతిహోమం చేపట్టామని అన్నారు. శ్రీవారి ఆలయంలోని యాగబావి వద్ద యాగశాలలో, మూడు హోమగుండాలు (వాస్తు, సభ్యం, పౌండరీక) ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా నిర్వహించామని అన్నారు. అదేవిధంగా అన్ని ఆలయాల్లో పంచగవ్య ప్రోక్షణ చేపట్టామని ఈవో శ్యామలరావు వివరించారు.

## మాకూ రాజకీయం తెలుసు.. కారుపై కస్సుమంటున్న కైట్..



హైదరాబాద్,పొలిటికల్ దోస్తుల మధ్య వైరం షురూ అయ్యిందా? స్నేహమంటే ఇదేరా అంటూ ముందుకు సాగిన రెండు పార్టీలకు మధ్య బ్రేకప్ అయినట్లేనా? మొన్నటిదాకా కారు మీద ఎగురుకుంటూ వెళ్లిన కైటు ఇప్పుడదే కారుతో ఫైటుకు సిద్ధమైందా? ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి సైలెంట్‌గా ఉన్న MIMఇప్పుడు బీఆర్ఎస్‌పై ఎందుకు సీరియస్ అవుతోంది? అనేది హాట్ టాపిక్ గా మారింది..ఎన్నికల ముందు వరకు దోస్త్ మేరా దోస్త్ అంటూ ముందుకు సాగాయి బీఆర్ఎస్, MIM పార్టీలు. ఎన్నికల ఫలితాల తర్వాత కూడా MIM బీఆర్ఎస్‌పై ఎలాంటి విమర్శలు చేయలేదు. అలాగని సపోర్ట్‌గానూ మాట్లాడలేదు. బీఆర్ఎస్‌పై దోస్తీ గురించి సైలెన్స్ మెయింటేన్ చేస్తూనే వచ్చింది. తాజాగా జైనూర్ ఘటన సెంట్రిక్‌గా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తన మనసులోని మాటలన్నీ బయటపెట్టారు. బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూనే మాకు రాజకీయం తెలుసన్న డైలాగులు వదిలారు.కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్‌లో ఆదివాసీ మహిళపై అత్యాచారం, హత్యాయత్నం ఘటనలో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. రెండు వర్గాల పరస్పర దాడులతో జైనూర్ రణరంగంగా మారింది. పొలిటికల్‌గానూ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. జైనూర్ అల్లర్లకు మీరంటే మీరే కారణంటూ లీడర్లు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ఇదే ఘటనపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. ఎన్నడూలేనిది.. బీఆర్ఎస్‌పై ఆయన భగ్గుమన్నారు. అల్లర్ల కేసుల్లో బీజేపీ నేతల కంటే.. ఎక్కువ బీఆర్ఎస్ నేతలే నిందితులుగా ఉన్నారంటూ డైలాగులు పేల్చారు.అంతేకాదు వక్ఫ్ బోర్డు బిల్లుపై బీఆర్ఎస్ స్టాండ్ ఏంటని ప్రశ్నించారు అసదుద్దీన్. బీఆర్ఎస్ ఏం చెప్పకుండా మౌనంగా ఉంటే మాకూ రాజకీయంగా వెయిట్ చేయించడం తెలుసంటూ కాస్త ఘాటుగా మాట్లాడారు.మొత్తంగాబీఆర్ఎస్‌తో దోస్తీ గురించి మాట్లాడకుండా మొన్నటిదాకా సైలెంట్‌గా ఉన్న MIM□ ఇప్పుడు బహిరంగ విమర్శలు చేయడం జైనూర్ ఘటన సెంట్రిక్‌గా వక్ఫ్ బిల్లు సహా పలు అంశాలపై బీఆర్ఎస్ స్టాండ్ ఏంటని ప్రశ్నించడం ఇప్పుడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మరి ఎంఐఎం అధినేత వ్యాఖ్యలకు బీఆర్ఎస్ ఎలాంటి రియాక్ట్ అవుతుందో చూడాలి!

## సీఎం రేవంత్‌తో మహేశ్ దంపతుల భేటీ



హైదరాబాద్,సెప్టెంబర్23: ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందుతూనే ఉన్నాయి. తాజాగా సినీ నటుడు మహేష్ బాబు దంపతులు రూ.50 లక్షలు విరాళం అందజేసారు. కథానాయకుడు మహేశ్‌బాబు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. వరద బాధితుల సహాయార్థం ప్రకటించిన రూ.50 లక్షల చెక్కును సీఎంకు అందజేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. పొడవాటి జుత్తు, గడ్డంతో మహేశ్ న్యూలుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. తన తదుపరి చిత్రంలో ఆయన ఈ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. మహేశ్‌బాబు, రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కనుంది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి 'గరుడ' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. మహేశ్‌కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.

## చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమే

న్యూఢిల్లీ,సెప్టెంబర్23:చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిని చూడటం నేరం కాదని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం, ఆ వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవడం పోక్సో చట్టం కింద నేరమేనని వెల్లడించింది. ఈమేరకు మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం పక్కనబెట్టింది. ఇలాంటి తీర్పునిచ్చి హైకోర్టు ఘోరమైన తప్పిదం చేసిందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి పలు సూచనలు చేసింది. పోక్సో చట్టంలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ' అనే పదాన్ని 'చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేటివ్ అండ్ అబ్యూసివ్ మెటీరియల్' అనే పదంతో మారుస్తూ పోక్సో చట్టానికి సవరణలు చేయాలని పార్లమెంట్‌కు తెలిపింది. ఆ సవరణలు అమల్లోకి వచ్చేవరకు దీనిపై ఆర్డినెన్స్ జారీ చేసుకోవచ్చని తెలిపింది. ఇకపై కోర్టులు 'చైల్డ్ పోర్నోగ్రఫీ' పదాన్ని ఉపయోగించవద్దని ఆదేశించింది. చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేసుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకుడిపై క్రిమినల్ చర్యలను నిలిపివేస్తూ జనవరి 11న మద్రాసు హైకోర్టు ఆదేశాలిచ్చింది. పోక్సో, ఐటీ



చట్టాల ప్రకారం.. చైల్డ్ పోర్నోగ్రఫీని చూడటం తప్పేమీ కాదంటూ ఆ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న 28 ఏళ్ల యువకుడు వీడియోలు చూడటం తప్ప ఏమీ చేయలేదని, వాటిని ఇతరులకూ పంపలేదని పేర్కొంది. పోర్నోగ్రఫీకి అలవాటుపడిన యువతను శిక్షించడం కన్నా వారిని సరైన మార్గం వైపు నడిపించడంపై దృష్టి పెట్టాలని అభిప్రాయపడింది.

## సంపాదకీయం

మంగళవారం 24-09-2024

# రీల్స్..రీల్స్ రీల్స్!!


సోషల్ మీడియా విస్తృతమైన తర్వాత కంటెంట్ రూపం, స్వరం పూర్తిగా మారిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాల్లోని ప్రతి అంశంపైనా ప్రభావం చూపుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే-రాపిడ్ ఫైర్ ఫార్మెట్ ఇది. రీల్స్ తక్కువ పదాలు, ఆకర్షణీయమైన విజువల్స్, సంగీతంతో వీక్షకులను మంత్రముగ్ధులను చేస్తాయి. వినోదం, విజ్ఞానం సంగతి పక్కన పెడితే, ప్రతికూలాంశాలతో కూడిన కంటెంట్ కూడా రీల్స్ పేరుతో ట్రోల్ అవుతోంది. ఎంతమందికి చేరిందన్నదే లక్ష్యంగా రీల్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. 'ప్రజలు ప్రజలను ప్రభావితం చేస్తారు. నమ్మకమైన మిత్రుని సిఫార్సు కంటే ఎక్కువగా ఏదీ ప్రజలను ప్రభావితం చేయదు' అంటారు ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా ప్రపంచంలో మునిగి తేలుతున్నారు. పక్కనున్న మనుషులతో మాట్లాడటమైనా మానేస్తారేమో కాని, రీల్స్ చూడకుండా వుండరు. రీల్స్ వీక్షకులను అంతలా తన బానిసలుగా మార్చేసుకుంటున్నాయి. 'సినిమా సినిమా సినిమా సినిమా/ ఎన్టీఆర్ ఎఎన్నార్ ఎంజీఆర్ రాజ్‌కుమార్/ ఎంతోమంది వచ్చారండీ/ అంతా సినిమా మహిమా మహిమా' అంటాడో సినీ కవి. ఇప్పుడంతా సోషల్ మీడియా అంతా రీల్స్ మానియా'.మన దేశంలో సామాజిక మాధ్యమాల యాప్‌లలో అత్యధికం విదేశీ బహుళజాతి కంపెనీలు నిర్వహిస్తున్నవే. వారికి మన నేల, మనుషులు, సమాజం, మన సంస్కృతి పట్ల పట్టింపు, బాధ్యత వుండదు. ఇక్కడి డేటాతో పాటు లాభాలు మాత్రమే వారిక్కావాలి. ఇన్‌స్టా, యూట్యూబ్ వంటివి వ్యూస్ టార్గెట్ పెట్టి డబ్బులు ఆశ చూపుతున్నాయి. ఆ టార్గెట్ రీచ్ అవడం కోసం, ఫాలోవర్స్‌ను పెంచుకోవడం కోసం యూట్యూబర్స్, రీల్స్ చేసేవారు రకరకాల విన్యాసాలకు పాల్పడుతున్నారు. ఒక్కోసారి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన తొమ్మిదేళ్ల బాలుడు స్నేహితులతో కలిసి చెట్టుకు ఉరి వేసుకుంటున్నట్లు రీల్ షూట్ చేద్దామనుకున్నాడు. మెడకు కట్టిన తాడు బిగుసుకుపోయి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. 19ఏళ్ల యువకుడు లక్నో మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ ట్యాంక్‌లో అర్ధరాత్రి రీల్ చేస్తూ ట్యాంక్‌లో పడి మరణించాడు. ఓ తల్లి బావి అంచుపై కూర్చొని, తన చిన్నారి కొడుకు చెయ్యి పట్టుకొని బావిలోకి ఒదిలి రీల్ చేసింది. పూణెలో ఓ యువతి ఒక యువకుడి చెయ్యి పట్టుకొని భవనం పైనుంచి వంద మీటర్ల ఎత్తులో కిందికి వేలాడుతూ రీల్ చేసింది. సాహస కృత్యాలుగా భావించి చేసే పిచ్చి చేష్టలు మచ్చుకు కొన్ని మాత్రమే. కొన్ని రీల్స్ వినోదంగాను, సృజనాత్మకంగానూ వుంటాయి. వాటిని తీసే క్రమంలో ఏమరపాటు వహిస్తే ప్రాణాలకే ప్రమాదం. సరదాగా రీల్స్ చేసేవారు కొందరైతే%ో% దీన్నొక వ్యసనంగా మార్చుకున్నవారు మరికొందరు. ఈ వ్యసనం వారి జీవితాలను ప్రమాదపుటంచుల వరకూ తీసుకెళుతోంది. ఒక్కోసారి మృత్యుకూపంలోకి నెడుతోంది. అంతేకాదు, ఈ యాప్‌లు పదేపదే చూస్తుండటం శారీరక, మానసిక రుగ్మతలకూ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 517 కోట్ల మంది సోషల్ మీడియా వినియో గ దారులు వుండగా, భారత్‌లో 86.2 కోట్ల మంది ఉన్నారు. సగటు భారతీయుడు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రతిరోజూ 150 నిమిషాలు గడుపుతున్నాడు. సోషల్ మీడియా వినియోగంలో 107 కోట్ల మందితో చైనా మొదటి స్థానంలో వుండగా, భారత్ రెండో స్థానంలో వుంది. అయితే, 2029 నాటికి చైనా (127కోట్లు)ను రెండో స్థానంలోకి నెట్టి, భారత్ (130కోట్లు) అగ్రస్థానంలో నిలుస్తుందని అంచనా. ప్రస్తుతం యూట్యూబ్‌కు భారత్‌లో 46.2 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ఇదే అత్యధికం. ఈ ప్లాట్‌ఫామ్ హోటల్ నడుపుకునే కుమారి ఆంటీ మాదిరిగా కొందరిని రాత్రికి రాత్రే సెలబ్రిటీలను చేసేయగలదు. మరికొందరి జీవితాలను ట్రోల్ చేస్తూ భ్రష్టుపట్టించనూ గలదు. రెండంచుల ఖడ్గం వంటి సామాజిక మాధ్యమాన్ని, సాంకేతికతను విజ్ఞానాన్ని, సృజనాత్మకతను పెంపొందించుకొనే ఒక సాధనంగా వాడుకోవాలి. అంతేతప్ప అది మరణానికో, విశృంఖలతకో, ఎదుటివారిని ట్రోల్ చేయడానికో సాధనం కాకూడదు

# లడ్డూ కల్తీ..దోషులను ఉరితీయాల్సిందే !



అమరావతి,తిరుమల అంటే కలియుగ వైకుంఠం..జీవితంలో ఒక్కసారయినా వెళ్లాలనుకునే వారు కోట్లాదిమంది ఉంటారు. ఇక నెలరోజులకోమారు వెళ్లేవారు కూడా ఉంటారు. ప్రత్యక్షదైవాన్ని చూసి తమ గోడు వెళ్లబోసుకునేవారు కోటానుకోట్ల మంది. తిరుమలలో స్వామి దర్శనం ఒక ఎత్తయితే..స్వామివారి ప్రసాదం మరో ఎత్తు. లడ్డూ ప్రసాదం తింటేనే స్వామి అనుగ్రహం కలిగిందన్న అనుభూతి పొందుతాడు. ఇలా లడ్డూ ఎన్నో ఏల్లుగా భక్తుల జీవితంలో భాగమయ్యింది. లడ్డూను కించిత్ కూడా కిందపడకుండా తొక్కుళ్లలో పడకుండా పరమపవిత్రంగా చూస్తారు. స్వామి లడ్డూ కోసం నానా తంటాలు పడి సంపాదిస్తారు. మరో లడ్డూ కావాలంటూ కాళ్లావేళ్లా పడతారు. మంచి ఆవునెయ్యితో తయారు చేసినది కావడం వల్ల తిరుమల గిరులు లడ్డూ వాసనలు వెదజల్లుతాయి. తిరుమల వెళ్లి వచ్చిన వారు తమ ఇరుగుపొరుగు, బంధువులకు లడ్డూ అందచేయడం ఆనవాయితీ. అలాంటి లడ్డూ కల్తీ అయ్యిందన్న వార్త ఇప్పుడు భక్తుల గుండెలను దహించి వేస్తోంది. తిరుమల భక్తుల జీవితంలో పెనవేసుకున్న సెంటిమెంట్. దీనిని ఎవరూ కాదనలేరు. జంతువుల కొవ్వుతో చేసిందన్న వార్త రగిలించవేస్తోంది. నాన్ హిందువుల పెత్తనంలో తిరుమల బోర్డు భ్రష్టు పట్టిందనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. వైవి సుబ్బారెడ్డి కావచ్చు..భూమన కరుణాకర్ రెడ్డి కావచ్చు...ఇద్దరూ హిందూమతావలంబకులు కారు. కానీ ప్రభుత్వం తమదే కావడంతో జగన్ తన తాబేదార్లను టిటిడి ఛైర్మన్లుగా నియమించారు. నిజానికి తిరుమలలో అన్యమతస్థులకు స్థానం లేదు. అయినా జగన్ సాహసం చేసి చైర్మన్ పదవిని కట్టబెట్టారు. చంద్రబాబు కావచ్చు..అంతకుముందు ఎన్టీఆర్ కావచ్చు...వారి కాలంలో ఇలా ఎప్పుడూ జరగలేదు. అందుకే కాసులకు కక్కుర్తిపడి అడ్డగోలుగా పేరూఊరులేని కంపెనీలకు నెయ్యి ఆర్డర్ ఇచ్చారు. దీంతో తిరుమల లడ్డూ కల్తీ జరిగిందన్న వార్త కోట్లాదిమంది భక్తుల గుండెలను రగిలించేస్తోంది. అంతేకాడు..శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం కల్తీ అంశం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. కోట్లాది మంది హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశం కావడంతో లడ్డూ ప్రత్యేకతలపై విస్తృత చర్చ జరుగుతోంది. శ్రీవారి లడ్డూ అత్యంత పవిత్రమైనది. లడ్డూకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రపంచంలో మరెవరూ అలాంటి లడ్డూను తయారు చేయరు.. చేయలేరు కూడా. అంతటి మహిమ కూడా దీనికి ఉంది. తిరుమల లడ్డూకు 2014లో జీఐ స్టేటస్ వచ్చింది. జియో గ్రాఫికల్ ఐడెంటిఫికేన్ అంటే భౌగోళిక గుర్తింపు ప్రపంచ వాణిజ్య సంస్థ ఇస్తుంది. తమ సభ్యదేశాలు తమ దేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తులు, చేనేత కళలు, వస్తువులు, వంటలకు భౌగోళిక గుర్తింపు ఇచ్చేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. ఒక ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు సాధించిన వాటికి భౌగోళిక గుర్తింపు జారీ చేస్తారు. జీఐ గుర్తింపు పొందిన వస్తువులు, ఆహార పదార్థాలను ఆయా గుర్తింపు పొందిన సంస్థలు, వ్యక్తులు మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. ఇతరులు వినియోగిస్తే సివిల్, క్రిమినల్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకునే వెసులుబాటు ఉంటుంది. అందుకే తిరుమల లడ్డూను టీటీడీ తప్ప మరెవరూ తయారు చేసే అవకాశం లేదు. తిరుమల లడ్డూనూ తిరులకు వచ్చే ప్రతి భక్తుడు తన బంధు మిత్రుల కోసం.. కార్యాలయాల్లో సహచరుల కోసం తీసుకెళ్తూంటారు. అందుకే ప్రతి భక్తుడు సగటున నాలుగైదు లడ్డూలు తీసుకుంటాడు. ఇలా భక్తులు కొండపైకి యాభై, అరవై వేల మంది వచ్చినా రోజుకు మూడు లక్షల లడ్డూలను పోటులో తయారు చేస్తారు. వాటిని భక్తులకు పంపిణీ చేస్తారు. అందువల్ల పోటులో అత్యంత నిష్టతో తయారీదారులు పని చేస్తూంటారు. తిరుమలలో ఒక్క లడ్డూ టర్నోవరే దాదాపుగా ఐదు వందల కోట్ల వరకూ ఉంటుంది. దర్శనం చేసుకునే ప్రతి ఒక్కరికి ఉచిత లడ్డూ ఇస్తారు. తక్కువ ధరకు ఇస్తారు. అదనంగా కావాలంటే ఒక్కో లడ్డూకు రూ. యాభై చెల్లించాల్సి ఉంటుంది. తిరుపతి లడ్డూ బరువు ఖచ్చితంగా 175 గ్రాములు ఉంటుంది. ఈ లడ్డూ నాణ్యతపై వయసు మళ్లిన వారు చెబుతారు. తిరుపతికి క్రమం తప్పకుండా వెళ్లేవారిలో చాలా మంది పెద్దలు లడ్డూ నాణ్యతపై ఎంతో గొప్పగా చెబుతారు. అయితే రానురాను నాణ్యత తగ్గిపోతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తూంటారు. ఇప్పుడు లడ్డూ నెయ్యిని ఏకంగా కల్తీగా తయారు చేస్తున్నారని తేలడంతో.. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించారన్న వార్తలుతెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. తరవాత ఇప్పుడు దేశమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇది దహించివేస్తోంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న బటర్ ఆయిల్‌తో లడ్డూ ప్రసాదం తయారు చేశారని సంచలన ఆరోపణలు వచ్చాయి. తిరుమలలో మాజీ ఈవో ధర్మారెడ్డి వచ్చాకే నెయ్యి గోల్‌మాల్ జరిగిందని విమర్శలు వచ్చాయి. బటర్ ఆయిల్‌లో గేదె, ఆవు, జంతువుల నెయ్యి కలిసి ఉంటుంది. బటర్ ఆయిల్‌తో తిరుమల లడ్డు ప్రసాదం తయారు చేశారు. ఆవు నెయ్యి కాకపోవడంతో లడ్డు నాణ్యత పూర్తిగా తగ్గిపో యింది. కమిషన్ల కోసం కక్కుర్తిపడి, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు తిరుమల లడ్డూకు నెయ్యి సరఫరా చేసే సరఫరాదారుల్లో ఒకరు కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్టు టీటీడీ ఈ ఏడాది జూలైలో అధికారికంగా వెల్లడించింది. తిరుమల లడ్డూకు ప్రతీ రోజూ 300-500 లీటర్ల నెయ్యిని వినియోగిస్తుంది టీటీడీ. టీటీడీ మార్కెటింగ్ విభాగం ద్వారా నెయ్యిని కొనుగోలు చేస్తోంది. ప్రతి 6 నెలలకొకసారి టెండర్లు పిలిచి ఇ- ప్రోక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యిని సమకూర్చుకుంటుంది. నెయ్యి నాణ్యతను పరీక్షించేందుకు ల్యాబ్ కూడా తిరుమలలోనే ఉంది. అయినా కల్తీ జరిగిందన్న అంశం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. కమిషన్ల కోసం తక్కువ ధరకు నాసిరకం నెయ్యి కొనుగోలు చేస్తుందంటూ టీటీడీపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంవంపై నిజంగానే చర్చ జరగాలి. నిజాలు వెలికితీయాలి. ఇది జాతీయ సమస్యగా గుర్తించి దోషులను కఠినంగా శిక్షించాలి. కాదుకాదు..అవసరమైతే ఉరితీయాలి. దేవుడి వద్ద రాజకీయాలు చేసిన దగుల్బాజీలను ఉరితీయాల్సిందే.

# పవన్ పార్టీని ఏం చేయబోతున్నావ్... జనసేన వైసీపికి బ్రాంచ్ ఆఫీసా



అమరావతి,గత ఎన్నికల్లో జనం మెచ్చిన సేన 100పర్సంట్ స్ట్రైక్ రేట్ అని గర్వంగా చెప్పుకుంటున్న పార్టీ మార్పు కోసం అంటూ ఆవేశపూరితంగా జనంలోకి వచ్చిన జనసేన జనం మెచ్చిన ఆ సిద్ధాంతానికి దూరమవుతోందా కొత్తసీసాలో పాత సారాను తలపిస్తోందా? పవన్ కూడా సాధారణ రాజకీయ నాయకుడైపోయారా జరుగుతున్న పరిణామాలు ముఖ్యంగా చేరికలు చూస్తుంటే పవన్ కూడా తానూ ఆ ఊసరవెల్లి రాజకీయపార్టీల తాను ముక్కనే అని చెప్పుకుంటున్నట్లు కనిపిస్తోంది రాజకీయ పార్టీలంటే చేరికలు సహజం%ో% పక్క పార్టీల నుంచి, పక్క పార్టీల్లోకి జంపింగ్ లు మామూలే కానీ జనసేన లెక్క మాత్రం వేరు మాకు అధికారం ముఖ్యం కాదు విలువలే ఆస్తి అంటూ జనానికి సరికొత్త ఆశను రేపిన పవన్ పార్టీలో జరుగుతున్న చేరికలు మాత్రం అభిమానుల గుండెల్లో గుచ్చుకుంటున్నాయి.మొన్న బాలినేని వైసీపీకి రాజీనామా చేసి పవన్ తో భేటీ అయ్యారు. సామినేని ఉదయభాను పవన్ ను కలిసి వైసీపీని వీడారు. ఇక అదే బాటలో పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య నడుస్తున్నారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కూడా వయా చిరు ఫ్యామిలీ జనసేనలోకి ఎంట్రీ కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. వీళ్లే కాదు మరికొంతమంది వీరి బాటలో ఫ్యాను కట్టేసి గాజుగ్లాసు పట్టుకోవాలని రెడీ అవుతున్నారు. చోటామోటా నాయకులను కలుపుకుంటే ఆ లిస్టు భారీగానే ఉండనుంది. వైసీపీ నుంచి ఇంతమంది నేతలను తీసుకోవడం ద్వారా పవన్ ఏం సంకేతాలు ఇస్తున్నారన్నది కచ్చితంగా ఆలోచించాల్సిన విషయమే. బాలినేని మినహా మిగిలిన వారంతా గత ఎన్నికల ముందు వరకు పవన్ పై ఓ రేంజ్ లో నోరు పారేసుకున్నవారే. ఒకరిద్దరు వస్తే ఓకేకానీ వైసీపీ నుంచి ఇంతమందిని తీసుకోవడం ద్వారా జనసేన పార్టీ కూడా మిగిలిన పార్టీలకు ఏ మాత్రం తీసిపోదనే సంకేతాలు ఇస్తున్నారా జనసేనాని,,,? గెలిచినప్పుడు పదవులు అనుభవించి ఇప్పుడు తెప్ప తగలేస్తున్న ఇలాంటి ఊసరవెల్లి నేతలను పార్టీలో చేర్చుకుని పవన్ ఏం సంకేతం ఇవ్వదలుచుకున్నారో మరా?జనసేనలోకి క్యూ కడుతున్న నేతలెవరూ శుద్దపూసలు కాదు%ో% ఒక్కొక్కరిపై ఆరోపణలు చాలానే ఉన్నాయి. పైగా వీరంతా జనం తిరస్కరించిన నేతలు.. వీరిలో కొందరైతే గత ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ ను వాడు వీడు అంటూ తిట్టి నోటిదూల తీర్చుకున్నారు. మూడు పెళ్లిళ్లు అంటూ పవన్ ను హేళన చేసినవారే. ఇప్పుడు వారందరికీ నేనే దిక్కయ్యానని పవన్ చెప్పుకోవడానికి బాగానే ఉంటుంది కానీ నమ్మిన జనానికి మాత్రం మండిపోతోంది. ఇలాంటి వారందరికీ జనసేన కండువా కప్పేస్తే వారంతా పవిత్రులైపోతారా పవన్? రాజకీయ శుభ్రత పరిశుభ్రత అన్న మీ మాటలు కేవలం నీటిమూటలేనా? వైసీపీ చెడ్డదైతే మరి అందులోంచి వస్తున్న వారిలో చెడ్డవారు లేరా? పోనీ వస్తున్న అందరూ గంజాయివనంలో తులసిమొక్కలని పవన్ ఉద్దేశమా.?ఇటీవలి ఎన్నికల్లో గెలిచిన పవన్ ఎమ్మెల్యేలు ఎంపీల్లో చాలామంది వైసీపీ నేతలవల్లభనేని బాలశౌరి, ఉదయ్, వంశీకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు వీరంతా ఫ్యాను పార్టీ నుంచి వచ్చినవారే. మిగిలిన వారిలో కూడా చాలామంది వేరే పార్టీల నుంచి వచ్చినవారే. వీరంతా ఎన్నికలకు ముందు పార్టీలో చేరారు కాబట్టి ఏదో సర్దిచెప్పుకోవడానికి అవకాశం దక్కింది. జనం కూడా పవన్ ను చూసో లేక వైసీపీపై కోపంతోనే వీరిని గెలిపించారు. కానీ ఇప్పుడు కొత్త రక్తాన్ని తయారు చేసుకోవాల్సిన సమయంలో పాత చింతకాయపచ్చడిని ఎందుకు తెచ్చి పెట్టుకుంటున్నారో జనసైనికులకు అర్థం కాని పరిస్థితి.పార్టీకి బలం లేనప్పుడు పక్క పార్టీల నేతలను తీసుకోవడంలో తప్పులేదు. పట్టున్న నేతలను తీసుకుని పార్టీకి బూస్ట్ ఇవ్వాలనుకోవడం మంచిదే. కానీ జనం తిరస్కరించిన, అవినీతి ముద్రపడ్డ వారిని తీసుకుని పవన్ ఏం చేద్దామనుకుంటున్నారో మరి. రాజకీయాల్లోకి కొత్త రక్తం రావాలని పదేపదే చెప్పే పవం కుళ్లిపోయిన రక్తాన్ని ఎక్కించి జనసేనను కూడా పాత పార్టీల వారసురాలేనని చెప్పదలుచుకున్నారా?జనసేనకు బలమైన సైన్యముంది.. వారే జనసేనానికి బలం మొన్నటి ఎన్నికల్లో కూటమి విజయానికి కారణమైంది జనసేన నేతలు కాదు జనసైనికులు పవన్ మాట వారికి వేదవాక్కు. సైగచేస్తే కాల్చివచ్చే రకాలు. దేశంలో ఏ పార్టీకీ ఇంత కరడుకట్టిన కార్యకర్తలు లేరు. అలాంటప్పుడు పవన్ తన పార్టీని యువరక్తంతో నింపాలి కదా! వారే కదా భవిష్యత్ నేతలవుతారు! మార్పు అక్కడే మొదలవుతుంది కదా! మరి నమ్ముకున్న పార్టీ కార్యకర్తలను కాదని పవన్ పాత కాపులను నెత్తిన ఎక్కించుకోవడం ఎందుకు..? ఇప్పట్లో ఎన్నికలు లేవు. వైసీపీ ఐదేళ్లు రెక్కలు తెగిన ఫ్యానే. ఈ సమయంలో ఆ పాతవాసనలు ఎందుకు? ఒంగోలు, జగ్గయ్యపేట, పొన్నూరులో పవన్ కు బలమైన కార్యకర్తలు లేరా? వారినే నేతలుగా తీర్చిదిద్దలేరా.?1983 ఎన్నికల సమయంలో యువరక్తంతో సంచలన విజయం సాధించారు. ఆ తరం ఇప్పటికీ టీడీపీకి వెన్నుదన్నుగా నిలిచింది. వారు, వారి వారసులతో పార్టీ బలమైన శక్తిగా నిలబడిపోయింది. పవన్ కూడా తన కార్యకర్తలనే బలమైన శక్తులుగా మార్చొచ్చు. పైగా ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది. ఇప్పట్నుంచి పార్టీ బలోపేతంపై దృష్టి పెడితే నేతలు వారే తయారవుతారు. మెన్ మేడ్ లీడర్స్ ఎక్కువ కాలం నిలబడరు. 151మంది వైసీపీ నేతల్లో అలాంటి వారు చాలామందే ఉన్నారు. కానీ కార్యకర్తల నుంచి వచ్చిన నేతలు నిలబడిపోతారు. రాజకీయ తుపానులను ఎదుర్కొని నిలబడతారు. అలాంటి వారిని తయారు చేసుకోవడానికి పవన్ ఎందుకు ప్రయత్నించడం లేదో సగటు జనసైనికుడికి అర్థం కావడం లేదు. మనల్ని తిట్టిన వారిని తెచ్చి మన నెత్తిన ఎందుకు పెడుతున్నారు అన్న వారి ఆవేదనకు పవన్ సమాధానం చెప్పాలి. ఇప్పుడు పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మన దగ్గరకు వస్తున్న వలస నేతలు రేపు వేరే పార్టీ అధికారంలోకి వస్తే అటు వెళ్లరన్న గ్యారెంటీ ఉంట్నుందా?పవన్ నమ్మిన సిద్ధాంతం రాజకీయాల్లో మార్పు. ఇలాంటి వారిని చేర్చుకుంటూ పోతే ఆ మార్పు వస్తుందో లేదో జనసేనాని ఆలోచించాలి. పవన్ రాజకీయ నాయకుడిగా నిలబడిపోవాలన్నా, లేక ముఖ్యమంత్రి కావాలన్న అభిమానుల కల నెరవేరాలన్నా ఆయన తన మూల సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలి. దేశంలోని వేల పార్టీల్లో జనసేన కూడా ఒకటిగా ఉండిపోవాలా లేక ప్రత్యేకంగా నిలవాలా అన్నది పవన్ ఇష్టం ఇలాంటి లీడర్లను తీసుకున్నంత మాత్రాన కార్యకర్తలు పార్టీని వదిలిపోరు. కానీ వారు తనపై పెట్టుకున్న నమ్మకం కొంత సడలిపోతుందని పవన్ గుర్తిస్తే అది ఆయనకే మంచిది.

## హైదరాబాద్ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

హైదరాబాద్,హైదరాబాద్ మహానగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడంతో నాళాల వద్ద వరద ప్రవాహం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు. మాన్ హోల్స్ వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో హైదరాబాద్ మహానగరంలో వచ్చే రెండు గంటల పాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, విద్యుత్ ,పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు , ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో ,ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా ఉండడంతో పాటు , ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని అధికారులను అలర్ట్ చేశారు. హైదరాబాద్ లో భారీ వర్షం కురిసినప్పుడు నీళ్ళు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు. ప్రత్యేక బృందాలు అక్కడే ఉండి నీళ్ళు వెంటనే వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైతే వర్షం కురిసి ఇబ్బందులు ఉన్నాయో ఆయా ప్రాంతాల్లో అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్య తీవ్రమైతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అధిక వర్షపాతం ఉన్న ప్రదేశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇక్కడ జీహెచ్ఎంసి బృందాలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

## అమూల్ కల్తీ నెయ్యి అంటూ..దుష్ప్రచారం

అహ్మదాబాద్,తిరుమల శ్రీవారి మహాప్రసాదమైన లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో అపవిత్ర పదార్థాలు కలిపారన్న ప్రచారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్న వేళ.. ఈ వ్యవహారంలోకి అమూల్ కంపెనీ ప్రవేశించింది. తిరుపతి ఆలయానికి అమూల్.. జంతువుల కొవ్వుతో కలిపిన నెయ్యిని సరఫరా చేసిందని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్‌లో నెటిజన్లు ఆరోపణలు గుప్పించారు. వీటిని సీరియస్‌గా తీసుకున్న అమూల్ కంపెనీ యాజమాన్యం శనివారం పలువురిపై కేసు నమోదు చేసింది. తిరుపతిలో ఉపయోగించే నెయ్యి కల్తీ అని తేలింది. కొందరు వ్యక్తులు ఆ నెయ్యిని అమూల్ సరఫరా చేసిందని వదంతులు సృష్టిస్తున్నారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని అహ్మదాబాద్ సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో ఫిర్యాదు చేశాం. మా కంపెనీతో 36 లక్షల కుటుంబాలు అనుబంధాన్ని కలిగి ఉన్నాయి. వారిని మా నుంచి వేరు చేసేందుకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. మా ఉత్పత్తులు అత్యుత్తమ నాణ్యతను కలిగి ఉంటాయి. నాణ్యత విషయంలో మేమెక్కడా తగ్గం. మాపై జరుగుతున్న దుష్ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరుతున్నాం. ఇప్పటివరకు టీటీడీకి మేం ఏ ఆహార పదార్థం సరఫరా చేయలేదని అమూల్ మాతృ సంస్థ, గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (మేనేజింగ్ డైరెక్టర్ జయేన్ మెహతా అన్నారు. వ్యతిరేకప్రచారం చేస్తున్న వారిపై చట్టప్రకారం వెళ్తామని ఆయన వెల్లడించారు.

## తిరుమల లడ్డూ వివాదంపై విచారణ జరగాలి

అమరావతి,శ్రీవారి లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలని కోరుకుంటున్నట్లు తిరుమల లడ్డూ వివాదంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఆరోపణలు చేసింది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. లడ్డూలో కల్తీ నెయ్యి వాడటం కాదు జంతువుల కొవ్వు వాడుతున్నారని ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఇక, జంతువుల కొవ్వు కలిపారాన్న బాబు ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలి అని డిమాండ్ చేశారు. టీటీడీ చేసిన టెస్టులో జంతు కొవ్వు ఆనవాలు లేవు అని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆవులు తినే ఆహారం బట్టి పాలల్లో లక్షణాలు ఉంటాయి.. ఆవులు ఎక్కడైనా మాంసం తింటాయా అని ప్రశ్నించారు. నెయ్యి తయారీ కంటే ముందే పాలు టెస్ట్ చేసి పంపుతారు.. టెస్ట్ చేయకుండా అనుమతి ఇవ్వరు.. టెస్ట్ లో తేడా వస్తే వెనక్కి పంపుతారు అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు డైరీ యజమాని.. ఆయన అమ్మే దాంట్లో కూడా ఇతర జంతు కొవ్వు ఉంటుందా..? అని పేర్కొన్నారు. ల్యాబ్ రిపోర్ట్ నెగిటివ్ అని వచ్చింది.. కానీ చంద్రబాబు మాత్రం ఇతర జంతు కొవ్వు ఉందంటున్నారు.. దీనిపై సమగ్ర విచారణ జరపాలి.. తిరుమలకు ఉన్న నమ్మకాన్ని పెంచాలి.. ఇలా పోగొట్ట వద్దని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.

## కాళేశ్వరానికి.. మల్లన్న సాగర్‌కు సంబంధం ఏమిటి

హైదరాబాద్,మల్లన్నసాగర్‌కు వచ్చిన నీళ్లు కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి నుంచి పంపు చేసినవే తప్ప అందులో కాళేశ్వరం నీళ్లు లేవని బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. నిపుణుల సూచన మేరకు మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం గేట్లు తెరిచే ఉంచామని అందువల్ల అక్కడి నుంచి నీటిని ఎల్లంపల్లికి ఎత్తిపోసే అవకాశం లేదన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం కొట్టుకుపోతే ఈ నీళ్ళెక్కడివి అంటూ బిఆర్ఎస్ నేతలతో కలిసి హరీశ్ రావు శుక్రవారం మల్లన్నసాగర్‌ను సందర్శించి సందర్భంగా చేసిన వ్యాఖ్యలకు పొన్నం కౌంటర్ ఇచ్చారు. మల్లన్న సాగర్‌లో ఉన్న నీళ్లకు కాళేశ్వరంకు ఏం సంబంధం అని మంత్రి ప్రశ్నించారు. ప్రతిపక్షం గుడ్డిగా మాట్లాడుతుందని ఆయన మండిపడ్డారు. వాస్తవాలు చెప్పాలన్నదే తమ ప్రయత్నం అన్నారు. కాళేశ్వరం పేరుతో కట్టిన ప్రాజెక్టు నిష్ప్రయోజనం అయ్యిందని, ఒక్క చుక్క కూడా వాడుకోలేని పరిస్థితిలో ఉంటే మీ ఫెయిల్యూర్ కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్ నేతలు మల్లన్న సాగర్ వద్ద షో చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇకనైనా బిఆర్ఎస్ నేతలు కాళేశ్వరం విషయంలో ఇటువంటి పనులు మానుకొని తప్పు అంగీకరించాలన్నారు. కాళేశ్వరం విషయంలో రాజకీయాల కంటే రైతులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధితోనే కాంగ్రెస్ పనిచేస్తుందని, అందువల్లే ఎల్లంపల్లి నుంచి దాని కింద ఉన్న మిగతా జలాశయాలను నింపుకోగలిగామన్నారు. తమ ప్రభుత్వంపై భగవంతుడి కటాక్షం కూడా ఉందన్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేసిన హరీశ్ రావు తన అనుభవాన్ని చెబితే చెప్పాలి తప్ప రాజకీయం చేయవద్దని మంత్రి పొన్నం కోరారు.

# కిలో రూ. 320కి కొనుగోలుతోనే కక్కుర్తి

విజయవాడ,తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించిన వ్యవహారంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిశారు. లడ్డూ వివాదంపై సీబీఐతో విచారణ చేయించాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గవర్నర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె.. తిరుమల లడ్డూ వివాదాన్ని రాజకీయంగా వాడుకోవడం కరెక్ట్ కాదన్నారు. కొనుగోలు చేసిన నెయ్యి ధర నైవేద్యానికి రూ. 1,600, లడ్డూ తయారీకి మాత్రం రూ. 320 మాత్రమే ఖర్చు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. రూ. 320 నెయ్యికి టెండర్ ఎలా ఖరారు చేశారని షర్మిల ప్రశ్నించారు. వారు సరఫరా చేస్తున్నది నూనె, నెయ్యి, క్రూడ్ ఆయిలా అనే ఇంగితం కూడా లేకుండా సరఫరాకు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. అసలు తప్పంతా ఇక్కడే జరిగిందని అర్థమవుతోందన్నారు. నివేదికల్లో వచ్చిన రిపోర్టుల ఆధారంగా తప్పు జరిగిందనేది స్పష్టమవుతోందన్నారు వైఎస్ షర్మిల. జగన్ ప్రభుత్వంలో ఉన్న సరఫరాదారులు ఇచ్చిన శాంపిల్స్‌లో తప్పు జరిగినట్లు తేలిందన్నారు. జులై 23న ఈ విషయం వెలుగులోకి వస్తే.. చంద్రబాబు నాయుడు రెండు నెలల పాటు ప్రజలకు ఎందుకు చెప్పలేదని షర్మిల ప్రశ్నించారు. ఇది భక్తికి సంబంధించిన విషయం అని.. రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఏ విచారణ జరిగినా అందులో రాజకీయ కోణం ఉంటుందని.. అందుకే గవర్నర్‌ను కలిసి సీబీఐ విచారణ చేయించాలని కోరామన్నారు షర్మిల. రూ. 3 లక్షల కోట్ల ఆస్తులు ఉన్న టీటీడీ.. నెయ్యి విషయంలో ఎందుకు కక్కుర్తి పడిందో జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. చంద్రబాబు కూడా జులై 23వ తేదీన రిపోర్ట్ వస్తే.. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎందుకు బయట పెట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ వ్యవహారంపై విచారణ ఎందుకు చేయించలేదో కూడా ప్రజలకు సీఎం చంద్రబాబు వివరణ ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు. తమ విజ్ఞప్తిపై గవర్నర్ సానుకూలంగా స్పందించారని.. రిపోర్ట్ తెప్పించుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తన పరిధిలో తనకు వీలైనంత వరకు విచారణ చేయిస్తానని గవర్నర్ చెప్పారన్నారు. గత ప్రభుత్వంలో ఏ టెండర్లు ఎలా వచ్చాయో అప్పటి పాలకులకు తెలియదా? అని ప్రశ్నించారు. నెయ్యి ఒక్కటే.. వేర్వేరు అవసరాలకు.. వేర్వేరు ధరలు ఎందుకు కొనుగోలు చేశారో జగన్ సమాధానం చెప్పాలన్నారు. దీనిపై ఇప్పుడు వైసీపీ నేతలు విచారణ కోరడం హాస్యాస్పందంగా ఉందన్నారు. తిరుమలను అపవిత్రం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తిరుమలను అపవిత్రం చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా టీడీపీ, వైసీపీ నీచ రాజకీయాలు చేస్తున్నాయన్నాయని షర్మిల ఆరోపించారు. సీఎం హోదాలో.. లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల కొవ్వులు వాడారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రతను, ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయన్నారు. కోట్లాది మంది హిందువులు ఆరాధించే ఆరాధ్యదైవం శ్రీవారిని కించపరుస్తున్నారని షర్మిల ఆక్షేపించారు. 'చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం.. మీ ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే.. సెంటిమెంట్‌తో రాజకీయాలు ఆడాలనే ఉద్దేశ్యం మీకు లేకుంటే.. నిజంగా నెయ్యికి బదులు జంతువుల కొవ్వులు వాడితే.. వెంటనే ఉన్నత స్థాయి కమిటీ వేయండి. సీబీఐతో విచారణ జరిపించండి. ఘోరమైన పాపం, ఘోరమైన తప్పు చేసిన నీచుడు ఎవరో కనుక్కోండి. మీ వ్యాఖ్యలకు కట్టుబడి, నిజానిజాలు తెలుసుకోవాలని ఏపీ కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.

# నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా

హైదరాబాద్,భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రూ. 8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధం. నిరూపించలేకపోతే కేటీఆర్ రాజీనామా చేస్తారా? అని సవాల్ చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ. 8,888 కోట్ల టెండర్లు ఎవరు దక్కించుకున్నారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. టెండర్లను గత ప్రభుత్వమే రూ. 3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలుగా పిలిచిందని వివరించారు. పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే గత ప్రభుత్వం ఈ టెండర్లను కట్టబెట్టిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కేవలం రూ. 3,516 కోట్ల పనులకే టెండర్లు పిలిచింది. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పేరు మీద రూ. 39వేల కోట్ల ప్రజాధనం లూటీ చేశారు. విమర్శనాత్మకంగా ఉండే విమర్శలు చేయాలని కేటీఆర్‌కు సూచిస్తున్నట్లు వెల్లడించారు. ఆధారాలతో కూడిన విమర్శలు చేయాలి. ఖమ్మంలో నాపై పోటీ చేసిన ఉపేందర్‌రెడ్డి అల్లుడు సృజన్‌రెడ్డి ఒకటి దక్కించుకున్నారు. టెండర్లు వేయొద్దని ఏ కంపెనీని కూడా ప్రభుత్వంలోని పెద్దలు బెదిరించలేదు. మేం పిలిచిన రీ టెండర్లలో గతంకంటే రూ. 54 కోట్లు తక్కువకే బిడ్లు వచ్చాయని మంత్రి పొంగులేటి వివరించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై పరువునష్టం దావా వేస్తామన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అమృత్ పథకంలో రూ. 8,888 కోట్లకు టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. ఒక వేళ కేటీఆర్ తన ఆరోపణలను నిరూపించకపోతే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. తన సవాల్ ను కేటీఆర్ స్వీకరిస్తే సెప్టెంబర్ 22న ఉదయం ఎక్కడికైనా వస్తానన్నారు. స్పీకర్ ఫార్మాట్లో ఇద్దరం రాజీనామా చేద్దాం అంటూ కేటీఆర్ కు సవాల్ విసిరారు పొంగులేటి. టెండర్లను గత సర్కారే 3,616 కోట్ల చొప్పున 3 ప్యాకేజీలు పిలిచిందన్నారు పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే టెండర్లను కట్టబెట్టిందన్నారు.

### తండ్రి మరణం తట్టుకోలేక కూతురు ఆత్మహత్య

మహబూబ్‌నగర్,తండ్రి మరణాన్ని తట్టుకోలేక కుమార్తె శనివారం ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాద సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలంలో చోటుచేసుకుంది. గుండెల మీద పెట్టుకుని ఎంతో గారాబంగా పెంచిన తండ్రి చనిపోవడంతో గత రెండేళ్లుగా ఆమె తీవ్ర మనస్థాపానికి గురవుతోంది. తండ్రి లేని ఈ లోకంలో తాను కూడా బతకలేనని నిర్ణయించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన దశరథం భీమమ్మ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. ఆయనకు కుమార్తె అఖిల (21), కుమారుడు ఉన్నారు. రెండేళ్ల కిత్రం తండ్రి అనారోగ్య సమస్యలతో మరణించాడు. శనివారం ఉదయం 11 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో తండ్రిని తలుచుకుంటూ గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి చనిపోఓయినప్పటి నుంచి ఆమె తండ్రి పేరును జపిస్తూ ..తలుచుకుంటూ దు:ఖించేదని ఇంటి చుట్టుపక్కలవారు, తోటి స్నేహితులు తెలిపారు.

# రియల్ ఎస్టేట్ ని నాశనం చేసింది ఎవరు?



హైదరాబాద్ తో పాటు, తెలంగాణ జిల్లాలన్నిటిలోనూ రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోయింది. ఏడాదిన్నర నుంచి పరిస్థితి ఇలాగే ఉంది. ఒక్క ఇంచ్ కూడా రియల్ ఎస్టేట్ పరిస్థితి మెరుగవలేదు. ఎన్నికల తర్వాత అయినా, రియల్ ఎస్టేట్ కొద్దిగా పుంజుకుంటుందని అందరూ ఆశపడ్డారు .. ..హైదరాబాద్ తో పాటు, తెలంగాణ జిల్లాలన్నిటిలోనూ రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోయింది. ఏడాదిన్నర నుంచి పరిస్థితి ఇలాగే ఉంది. ఒక్క ఇంచ్ కూడా రియల్ ఎస్టేట్ పరిస్థితి మెరుగవలేదు. ఎన్నికల తర్వాత అయినా, రియల్ ఎస్టేట్ కొద్దిగా పుంజుకుంటుందని అందరూ ఆశపడ్డారు%‰%. కానీ పరిస్థితి రోజురోజుకీ దిగజారిపోతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలే రియల్ ఎస్టేట్ పతనానికి కారణం అంటూ బి ఆర్ ఎస్ నేతలు కేటీఆర్ ,హరీష్ రావులు పదేపదే విమర్శిస్తున్నారు. అయితే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ నిజంగా ఎవరి వలన నాశనమైంది, ఈరోజు ఆ రంగం పతనానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎవరు కారణం?రాష్ట్రం విడిపోతే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ పతనమైపోతుందని , చాలామంది భయపడ్డారు. కానీ అందరి భయాలను పటాపంచలు చేస్తూ 7 8 సంవత్సరాలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఓ వెలుగు వెలిగింది. 2014 నుంచి 2022 వరకు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ కు తిరుగులేకుండా పోయింది. కెసిఆర్ ప్రభుత్వం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని నిలబెట్టడం, సిటీ చుట్టూ మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడం, ఐటీ తో పాటు మరిన్ని కంపెనీలు రావడంతో కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ కలకలలాడింది . 2010లో ఎస్ ఎఫ్ టి రెండు వేల 500 రూపాయలు ఉండేది. 20 22 నాటికి ఎస్ ఎఫ్ టి సగటున పదివేల రూపాయలకు పెరిగింది. దీనిని బట్టి 10 ఏళ్లలో రియల్ ఎస్టేట్ ఎంతగా దూసుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. అలాగే భూములు విలువలు కూడా పెరిగినాయి. పది రూపాయలు వంద రూపాయలు అయింది. ఇంతవరకు బాగానే ఉంది. 2022 నుంచి రియల్ ఎస్టేట్ క్రమంగా కుదేలవడం మొదలైంది ఇప్పుడు పాతాళానికి పడిపోయింది. రెండు లక్షల అపార్ట్మెంట్లు సిటీలో ఖాళీగా%‰% కొనేవాడు లేక పడున్నాయి. ఇక స్థలాలు, పొలాలు పరిస్థితి కూడా అంతే. ఎక్కడ ఇంత కదలిక కూడా లేదు. ఒక కొత్త వెంచర్ ఎక్కడా కనిపించడం లేదు. హైడ్రా కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ మరింత దిగాలు పడింది. ధైర్యం చేసి ఎవరూ ఒక అపార్ట్మెంట్ కూడా కొనటం లేదు. ఏ స్థలంలో చెరువు ఉందో, ఏది ఎఫ్ టి ఎల్ కిందకి వస్తుందో తెలియక గందరగోళంలో జనం అపార్ట్మెంట్ కొనుగోలుకు దూరంగా ఉన్నారు. ఈ పరిస్థితికి కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని బి ఆర్ ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావులు దుమ్మెత్తి పోస్తున్నారు. కానీ అసలు విషయం ఏంటంటే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ 2022లోనే పతనమైంది .ఇప్పుడు కొత్తగా జరిగిందేమీ కాదు. దీనికి ప్రధాన కారణం కేటీఆర్, కెసిఆర్ అనుసరించిన విధానాలు. బి ఆర్ ఎస్ నాయకులందరికీ ప్రత్యక్షంగానో పరోక్షంగానో రియల్ ఎస్టేట్ రంగంతో సంబంధాలు ఉన్నాయి. ముఖ్యంగా కేటీఆర్ కి ఫినిక్స్, వంశీరాం, మై హెూమ్, ప్రతిమ, అపర్ణ, వెరిటేక్స్ తో పాటు అనేక రియల్ ఎస్టేట్ సంస్థలతో సంబంధాలు ఉన్నాయి. తాము ఆస్తులు పెంచుకోవడానికి, రియల్ ఎస్టేట్ రంగంలో ఆర్టిఫిషియల్ బూమ్ సృష్టించారు కేటీఆర్ అండ్ గ్యాంగ్. అవసరానికి మించి విపరీతంగా అనుమతులు ఇచ్చారు. ఎఫ్ ఎస్ అంటే ఫిక్స్ స్పేస్ ఇండెక్స్ నిబంధనలను తుంగలో తొక్కి సిటీ అంతా హై రైజ్ బిల్డింగులకు అనుమతులు ఇచ్చారు. ఎటు చూసినా 30 నుంచి 50 ఫ్లోర్ల వరకు నిర్మాణాలే. బిల్డర్ల నుంచి అడ్డగోలుగా కోట్ల రూపాయలు ముడుపులు తీసుకొని అనుమతులు ఇచ్చేశారు. హెచ్ఎండిఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ పై ఏసీబీ రైడ్ చేస్తే 2000 కోట్లకు పైగా ఆస్తులు బయటపడ్డాయి. ఒక అధికారికి ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయి?. ఇదంతా అక్రమ అనుమతులు, హై రేస్ట్ అనుమతులు ద్వారా సంపాదించింది. అలాంటి అధికారులు ఇంకా వందల మంది ఉన్నారు. సిటీలో ఎకరం స్థలంలో కూడా 30. 40 ఫ్లోర్స్ కి అనుమతులు ఇచ్చారు. అక్కడ పార్కింగ్ కి తగిన ప్లేస్ ఉందా లేదా చూడలేదు, డ్రింకింగ్ వాటర్, గ్రౌండ్ వాటర్ తగినంత ఉన్నాయా లేదా పట్టించుకోలేదు. హైదరాబాదుకు ఎనిమిది లక్షల ఎకరాలు అందుబాటులో ఉన్నా కూడా సిటీలోనే 30%‰% 40 ఫ్లోర్లకు అనుమతులు ఇచ్చేసి జనం మొత్తం ఒకే చోట్ల పోగుపడేటట్లు చేశారు, దీనివల్ల సిటీలో విపరీతమైన ట్రాఫిక్ సమస్య వచ్చింది. ఈరోజుకి జనం నిత్యం ట్రాఫిక్ సమస్యతో అల్లాడిపోవడానికి కారణం 30. 40 ఫ్లోర్ల హైరిసేడ్ బిల్డింగ్స్. ఈ పాపం వెనక ఉన్నది, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, ఇతర అధికారులే. ఒక ఎస్ ఎఫ్ టి నిర్మాణానికి అయ్యే ఖర్చు 2,500 రూపాయలు. పోనీ భూమి విలువ చాలా ఉంది అనుకుంటే కూడా%‰% ఎంత మంచి మెటీరియల్ వేసి కట్టినా కూడా సిటీలో ఎక్కడ ఒక ఎస్ ఎఫ్ టి 5000 రూపాయలకు మించదు. కానీ బిల్డర్లు, రియల్ ఎస్టేట్ కంపెనీలు అడ్డగోలుగా గడిచిన పదేళ్లు జనాన్ని దోచేశాయి. ఎస్ ఎఫ్ టి 20 వేల రూపాయలకు కూడా అమ్మేరు. ఈ రేట్లపై ఎక్కడా నియంత్రణ లేదు. ఎందుకింత ఎక్కువ రేట్లకు అమ్ముతున్నారని అడిగేవాడు లేడు. ఎస్ ఎఫ్ టి కి వంద రూపాయలు చొప్పున టిఆర్ఎస్ నాయకులు బిల్డర్ లో నుంచి వసూలు చేసుకుని ఎలా అనుమతులు కావాలో అలా ఇప్పించారు. దీంతో అడ్డు అదుపు లేని నిర్మాణాలు జరిగాయి. జనం అవసరానికి మించి నిర్మాణాలు చేసేసారు. దీంతో ఒక్కసారిగా రెండు లక్షల అపార్ట్మెంట్లు అమ్ముడు పోలేక అలా పడి ఉన్నాయి. ఇక భూముల విషయంలోనూ కెసిఆర్ ప్రభుత్వం సృష్టించిన ఆర్టిఫిషియల్ భూమ్ ఈరోజు రియల్ ఎస్టేట్ పతనానికి ప్రధాన కారణం. ఓరార్ పక్కన ఎకరం 100 కోట్ల రూపాయలకు రాజ్ పుష్ప సంస్థకు ఆప్షన్ ద్వారా విక్రయించి కెసిఆర్ సర్కార్ భూములు రేట్లు పెంచాలని ప్రయత్నించింది. నిజానికి అక్కడ ఎకరం 10 కోట్లు కూడా చేయదు. రాజ్ పుష్ప సంస్థతో కుమ్మక్కై కెసిఆర్ అక్కడ ఎకరం 100 కోట్లకు ప్రభుత్వమే అమ్ముతున్నట్లు హై ఫై డ్రామా చేశారు. దీంతో చుట్టుపక్కల భూములు కూడా 70 నుంచి 80 కోట్లకు అమ్ముకోవాల్సిన పరిస్థితి సృష్టించారు. ఇది అప్పట్లో కెసిఆర్, కేటీఆర్ చేసిన అత్యంత పెద్ద నేరం. ఎకరం 100 కోట్లకు ఉంటే ఆ స్థలంలో కట్టిన ఒక అపార్ట్మెంట్ ఎంతకమ్మాలి?. కనీసం 5 కోట్ల రూపాయలు కు కు అమ్మాల్సి ఉంటుంది. సామాన్యుడు అయిదు కోట్లు పెట్టి అపార్ట్మెంట్ కొనగలడా? ఇదో పెద్ద మోసం. ఇలాంటి టెక్నికులు కేటీఆర్ పదేళ్లలో చాలా చేశారు. సామాన్యుడికి ఇల్లు, అపార్ట్మెంట్లు అందుబాటు లేకుండా, మార్కెట్ ని విపరీతంగా పెంచేశారు. హైదరాబాదులో ఒక 2000 ఎస్ ఎఫ్ టి డబల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్ కొనాలంటే కనీసం రెండు కోట్ల రూపాయలు అవుతుంది. కామన్ మెన్ కి అది సాధ్యమేనా? ఈ దుస్థితికి కారణం అప్పుడు కేటీఆర్, కెసిఆర్, బి ఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలే. 2010లో 50 లక్షల రూపాయలకు వచ్చిన అపార్ట్మెంట్ 2020 నాటికి రెండు కోట్ల రూపాయలకు తీసుకొచ్చిన ఘనత కేటీఆర్ దే. సామాన్యుడు రెండు కోట్ల రూపాయలు పెట్టి అపార్ట్మెంట్ కొనే పరిస్థితి ఇప్పుడు ఉందా? అందుకే అపార్ట్మెంట్లు కొనడానికి జనం వెనకడుగు వేస్తున్నారు. కెసిఆర్ ప్రభుత్వం సృష్టించిన ఆర్టిఫిషియల్ బూమ్ రియల్ బిజినెస్ ని దారుణంగా దెబ్బతీసింది. రేట్లు విపరీతంగా పెంచి%‰% భూములను వీళ్లే అమ్మి బిల్డర్ నుంచి వందల కోట్లు లంచాలు తీసుకొని అపార్ట్మెంట్ల రేట్లు విపరీతంగా పెంచేయడం వల్ల జనం కొనుగోలుకు దూరం అయిపోయారు. ముంబై ,ఢిల్లీ ,బెంగళూరు పరిస్థితి వేరు. హైదరాబాద్ పరిస్థితి వేరు. కానీ హైదరాబాదులో అపార్ట్మెంట్లు రేట్లు విపరీతంగా పెరిగిపో దానికి కారణం కేటీఆర్ బిల్డర్లకు అనుకూలంగా వ్యవహరించిన తీరే. చివరికి అది మార్కెట్ ని పూర్తిగా దెబ్బతీసింది. ఈరోజు 2 లక్షలు యూనిట్లు ఖాళీగా పడున్నాయి. ప్రభుత్వమే ఎకరం 100 కోట్లకు అమ్మితే ఇక మార్కెట్ పరిస్థితి ఏంటి.? సామాన్యుడు ఇంటి కల తీరేది ఎలా? ఇవన్నీ కేసీఆర్ సర్కార్ ఆలోచించలేదు. హైదరాబాదులో రియల్ ఎస్టేట్ అద్భుతంగా పెరిగిపోతుందని ప్రగల్భాలు పలికేరే తప్ప%‰% సామాన్యుడికి సొంత ఇంటి కల నెరవేరట్లేదు కేవలం బిల్డర్లు కాంట్రాక్టర్లు రియల్ ఎస్టేట్ కంపెనీలు మాత్రమే బాగుపడ్డాయి అనే విషయం తెలిసి కూడా అన్ని అరాచకాలు చేశారు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు. ట్రిపుల్ వన్ జీవో ఎత్తేస్తామని ప్రకటించి అక్కడ కూడా భూములు రేట్లు పెరిగిపోయేటట్టు చేశారు. జనం అటుపరుగెట్టి వేలకోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి ఇప్పుడు మునిగిపోయారు. కెసిఆర్ కుటుంబం చేసిన దారుణాలు, వేల కోట్ల రూపాయలు సంపాదించడానికి చేసిన అక్రమాలు ఇప్పుడు పరోక్షంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఇండస్ట్రీని దెబ్బతీశాయి. ఎస్ ఎఫ్ టి 8 వేలకు కు మించకుండా కట్టడి చేసి ఉంటే అటు బిల్డర్లు ,ఇటు సామాన్య జనం బాగుండేవారు. కానీ ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని ఆతృతపడి అసలుకే ఎసరు తెచ్చుకుంది. ఇప్పుడు ఎన్నికల తర్వాత కూడా రియల్ ఎస్టేట్ పెరగడం లేదు. ఎన్ని కొత్త కంపెనీలు వచ్చినా, లక్షల ఉద్యోగాలు సృష్టించిన దానికి మించి నిర్మాణాలు చేయడం వలన జనం అపార్ట్మెంట్లు కొనే పరిస్థితి వెంటనే రాదు. ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి నిత్యం రేవంత్ రెడ్డిని తిట్టినందువలన ఉపయోగం లేదు. అపార్ట్మెంట్ల రేట్లు అదుపు చేసి, హై రేస్ట్ బిల్డింగులను నియంత్రిస్తే ఇండస్ట్రీ బాగుపడుతుంది జనము బాగుపడతారు.


# లాభాలు పెరిగినా బోనస్ తగ్గించారు

హైదరాబాద్,బోనస్ అనేది సింగరేణి కార్మికుల హక్కు అని బీఆర్ఎస్ నాయకులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కార్మికుల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డారు. సింగరేణి సంస్థ 2023-2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 4,701కోట్ల వాస్తవ లాభాలు ఆర్జించిన, వారికిచ్చే బోనస్‌ను రూ,2,412 కోట్లకు పరిమితం చేయడం కార్మికులను మోసం చేయడమేనని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధి పేరుతో కార్మికులను లాభాల నుంచి పక్కనపెట్టడం సరైన విధానం కాదని బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆల్ టైం రికార్డు ఉత్పత్తి సాధించినప్పటికీ.. గతం కంటే ఒక్కో కార్మికుడికి అదనంగా ఇచ్చేది కేవలం రూ. 20 వేలేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. సగం లాభాల నుంచే కార్మికులకు బోనస్ ఇస్తున్నారని తెలిపారు. గత పదేళ్లలో ఇదే అతి తక్కువ బోనస్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2,289 కోట్ల బోనస్‌ను ఎగ్గొట్టడం సరైంది కాదని బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. సింగరేణి సంస్థ లాభాలేమో 4,701 కోట్లు చూపించి కేవలం రూ,2,412 కోట్లలో మాత్రమే 33 శాతం బోనస్‌ను ప్రకటించారని తెలిపారు. తాజాగా ప్రభుత్వం ప్రకటించింది 33 శాతం కాదని 16.33 శాతమే అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలా ఎప్పుడూ జరగలేదని అన్నారు. వాస్తవంగా ప్రభుత్వం 4,701.కోట్ల లాభాలకు బోనస్ ప్రకటించి ఉంటే కార్మికులకు రూ,1400 కోట్లకు పైగా బోనస్ దక్కేదని తెలిపారు. ఒక్కో కార్మికుడికి బోనస్ రూపంలో రూ. 2లక్షల వరకు వచ్చేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు 50 శాతం గండికొట్టి గొప్పగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పొట్టగొడుతోందని మండిపడ్డారు.

# ప్రజల విశ్వాసానికి తూట్లు

హైదరాబాద్,కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ఈమేరకు కిషన్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏటా కోట్లాది మంది దర్శించుకునే తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అనేది ప్రజల విశ్వాసానికి తూట్లు పొడవడమేనని అన్నారు. హిందువులు ముఖ్యంగా శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆరోపించారు. ఇది క్షమార్హం ఎంత మాత్రం కాదని చెప్పారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసిన నేరస్థులకు తగిన శిక్ష పడాలని హెచ్చరించారు. ఈ దిశగా పోలీసు యంత్రాంగం, దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయని ఆశిస్తున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవిదేశాల నుంచి నిత్యం లక్షలాది భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. పరమ పవిత్రమైన, ఎంతో ప్రశస్తమైన లడ్డూ ప్రసాదాన్ని సేవిస్తారని అన్నారు. అప్పుడే తమ దైవ దర్శనం పూర్తయిందని భక్తులు భావిస్తారని అన్నారు. ఇంత పవిత్రంగా భావించే ఈ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరమని అన్నారు. ఇలాంటి దురాగతానికి బాధ్యులైన వారందరినీ గుర్తించి, తగిన శిక్ష పడేలా చేయాలని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఘటనలేవీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు తిరుపతిలో అన్య మత ప్రచారం, తిరుమల కొండపైకి మద్యం, మాంసాహారాన్ని తీసుకెళ్లడం, టీటీడీలో అవినీతి అక్రమాలు గత కొన్నేళ్లుగా పతాక శీర్షికలవుతున్నాయని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర గతంలో జరిగిన నేపథ్యంలో వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులను శిక్షించి, తిరుమల పవిత్రతను కాపాడే, భక్తుల మనోభావాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని సంచలనాత్మకంగా మార్చవద్దని రాజకీయ పార్టీలకు, ధార్మిక సంస్థలకు విజ్ఞప్తి చేశారు. పదేపదే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు భక్తుల నమ్మకం, విశ్వాసం సడలే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించి సంయమనం పాటించాలని అన్నారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిత్యం వేంకటేశ్వర స్వామిని దర్శించుకునే లక్షలాది భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, వారి మనోభావాలను పరిరక్షించేందుకు కృషి చేయాలని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

# మత్తు వదలని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు.. కాలేజీ దశనుంచే డ్రగ్స్‌తో దోస్తీ!



హైదరాబాద్,'సరిపోదా శనివారం' అంటే.. హ్యాంగ్‌ఓవర్ దిగడానికి సోమవారం కూడా సెలవు కావాలనే సాఫ్ట్‌వేర్ మత్తుబాబులు పెరిగిపోతున్నారు. సోమవారం రాగానే వచ్చే వీకెండ్‌ను ఎక్కడ, ఎలా ఎంజాయ్ చేయాలో పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఆ పార్టీకి కావల్సిన గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్‌ను డార్క్‌వెబ్ నుంచి ఆర్డర్ చేసుకుంటున్నారు. ఆపై మత్తులో జోగుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇలా ఖమ్మానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఇటీవల డార్క్‌వెబ్ ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేసి పట్టుబడ్డాడు. ఇటీవల ఇలా పట్టుబడినవారిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రైవేట్ ఉద్యోగులు, ఇంజినీరింగ్ విద్యార్థులే ఎక్కువగా కనిపిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు డార్క్‌సైట్‌లో తెలంగాణవారికి 'నో సెల్లింగ్' బోర్డులు పెట్టగా.. ఇప్పుడు అదే డార్క్‌సైట్‌లో 'స్టాక్ అవైలబుల్ ఫర్ ఆల్' అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి.

ఇంజినీరింగ్ దశ నుంచే

ఈ ఏడాది తొలి 3 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 500కుపైగా ఎన్డీపీఎస్ కేసుల్లో 981 మంది పట్టుబడ్డారు. వీరిలో దాదాపు 70% మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఇంజినీరింగ్ విద్యార్థులే ఉన్నట్టు టీజీన్యాబ్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు టీజీన్యాబ్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన దాడుల్లోనూ సాఫ్ట్‌వేర్ టెకీలు, ఇంజినీరింగ్ విద్యార్థులే ఎక్కువగా పట్టుబడటం ఆందోళన కలిగిస్తున్నది. వారిలో కొందరు ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడే తమకు గంజాయి మత్తు అలవాటు అయినట్టు చెప్తున్నారు. ఇటీవల ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజ్‌లో గంజాయి సేవిస్తూ పదుల సంఖ్యలో ఇంజినీరింగ్ విద్యార్థులు పట్టుబడ్డారు. వారిని 'నమస్తే తెలంగాణ' ప్రశ్నించగా.. తమ కళాశాలలోని ఉత్తరాది విద్యార్థులు గంజాయి అలవాటు చేశారని, ఆ తర్వాత తాము ధూల్‌పేటకు వెళ్లి గంజాయి తెచ్చుకున్నామని తెలిపారు.

పెడ్లర్లుగా మారుతున్న టెకీలు

ఒకసారి మత్తుకు బానిసైన తర్వాత తమకు ఏం చేయాలో అర్థం కావడం లేదని, ప్రతిసారి ఇంట్లో డబ్బులు అడగలేక గంజాయి, సింథటిక్ డ్రగ్స్ అమ్మేవారితో స్నేహం పెంచుకుని వాటిని ఇతరులకు విక్రయిస్తున్నామని కొందరు విద్యార్థులు, టెకీలు చెప్తున్నారు. మరోవైపు పబ్స్‌లోనూ డ్రగ్స్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వీటికి చెక్‌పెడితే తమ పబ్బులకు ఎవరూ రారని భావించి యజమానులు చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు. దీంతో డ్రగ్స్ కట్టడి మరింత కష్టతరంగా మారిందని టీజీన్యాబ్ అధికారులు చెప్తున్నారు.

### వందరోజుల పాలనపైనా..లడ్డూ కల్తీపైనా చర్చ

అమరావతి.అన్ని వ్యవస్థల్లాగే తిరుమల లడ్డూను కూడా జగన్ కల్తీ చేశారని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. దైవంతో పెట్టుకున్నందుకే వైకాపాకి 11 సీట్లు వచ్చాయని ఎద్దేవా చేశారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. చేసిన అపరాధానికి పశ్చాత్తాప పడకుండా బుకాయిస్తారా?అని

# తిరుపతి ప్రసాదంపై ఇంత నిర్లక్ష్యమా

విజయవాడ, తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీపై పీఠాధిపతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అపవిత్ర పదార్థాలు వాడారని తెలిసి ఎంతో వేదన చెందినట్లు చెప్పారు. కృష్ణా జిల్లా పెద్దపులిపాకలో హిందూ దేవాలయాల పరిరక్షణ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు పీఠాధిపతులు, స్వామిజీలు మాట్లాడారు. ప్రసాదంలో ఏం కలుస్తుందోనన్న భయంతో భక్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అపవిత్ర పదార్థాల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలి. స్వామి సన్నిధిలో వేరే మతస్థులకు ఉద్యోగం ఉండకూడదు. శ్రీవారిపై భక్తి విశ్వాసాలు ఉన్నవారికే ఉద్యోగాలు ఇవ్వాలి. ప్రభుత్వం, ప్రజలు కలిసి ధర్మాన్ని రక్షించాలి. ల్యాబ్ నివేదికలు మనకు ఆధారం.. అవి స్పష్టం చేసినప్పుడు చర్యలు తీసుకోవాల్సిందే. ఇంకా తప్పు జరగలేదంటే అపహాస్యమే అవుతుంది. ల్యాబ్‌లు ఇచ్చిన నివేదిక ప్రకారం కోర్టుకు వెళ్లాల్సిందే. కోర్టు విధించిన శిక్షలు అమలు చేస్తేనే ఇలాంటివి మరోసారి జరగకుండా ఉంటుందని స్పష్టం చేశారు.

### చర్చల ద్వారా మణిపూర్‌కు సమాధానం

న్యూఢిల్లీ,కొన్ని నెలలుగా మణిపూర్ లో జరుగుతున్న హింసాకాండకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడానికి చర్చలకు రావాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రజలను కోరారు. శనివారం 'మై హోమ్ ఇండియా' అనే ఎన్జీవో నిర్వహించిన నార్త్ ఈస్ట్ స్టూడెంట్స్ ఫెస్టివల్‌లో రిజిజు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని కుకి, మైతి కమ్యూనిటీల వారు ఆయుధాలు వీడి చర్చలకు రావాలని కోరారు. చర్చల ద్వారానే ఏదైనా పరిష్కారం దొరుకుతుందని అన్నారు. షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ) హోదా కోసం మెజారిటీ మెయిటీ కమ్యూనిటీ డిమాండ్‌కు వ్యతిరేకంగా ఈశాన్య రాష్ట్రంలోని కొండ జిల్లాల్లో గిరిజన సంఘీభావ యాత్ర చేపట్టిన తర్వాత మణిపూర్‌లో గత ఏడాది మే 3 నుండి జాతి హింస కొనసాగుతోంది. ఈ హింసాకాండలో ఇప్పటివరకు కుకీ, మైతీ కమ్యూనిటీలు మరియు భద్రతా సిబ్బందితో సహా 220 మందికి పైగా మరణించారు.

# కేసీఆర్ సైలెంట్ ఎందుకు? దూరమవుతున్న ఆ వర్గాలు



హైదరాబాద్,కారు పార్టీకి కొన్నివర్గాలు దూరమవుతున్నాయా? ఊహించని పరిణామాలు జరుగుతున్నా కీలక నేతలు ఎందుకు నోరెత్తలేదు? కేసీఆర్ సైలెంటే పార్టీ కొంప ముంచ్చుతుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్నివర్గాల ప్రజలు ఆ పార్టీపై కాసింత ఆగ్రహంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఏమి జరిగినా తెలంగాణ రాజకీయ నేతలు నోరు ఎత్తుతారు. అలాగే తెలంగాణలో ఏమి జరిగినా ఏపీ అధికార పార్టీ నేతలు రియాక్ట్ కావడం కొద్దిరోజులుగా చూస్తున్నాం. కానీ పదేళ్లు అధికారం లో ఉన్న కేసీఆర్ సైలెంట్‌గా ఉండటాన్ని కొన్ని వర్గాల ప్రజలు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు.వివాదాస్పద అంశాల జోలికి వెళ్లకుండా సైలెంట్‌గా ఉండడం మంచిదన్నది కేసీఆర్ ఆలోచన. ఇలాంటి అంశాల్లో రియాక్ట్ కాకపోతే ఒక్కోసారి పార్టీకి ఊహించని దెబ్బ తగులుతుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ పరిస్థితి అలాగే ఉన్నట్లు కనిపిస్తోంది.తిరుమల లడ్డూ అంశం దేశవ్యాప్తంగా కుదిపేస్తోంది. ఈ వ్యవహారం వచ్చి దాదాపు నాలుగైదు రోజులు గడిచాయి. దీనిపై కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు నోరెత్తిన సందర్భంలేదు. లడ్డూ వ్యవహారం వైసీపీ హయాంలో జరగడంతో కారు పార్టీ సైలెంట్‌గా ఉందనే వాదన బలంగా వినిపిస్తోంది.బీఆర్ఎస్ నేతలు ఏనాడూ వైసీపీని కానీ, జగన్‌ను నోరెత్తి ఒక్కమాట అన్న సందర్భం లేదు.. రాలేదు.. రాకపోవచ్చునేమో. దీనిపై రియాక్ట్ కాకూడదనే భావించినట్లుంది ఆ పార్టీ. ఈ విషయంలో కేసీఆర్ వ్యవహారశైలిని కొన్ని హిందూ వర్గాల ప్రజలు తప్పుబడుతున్నారు.కేసీఆర్ అంటే ఆయనకున్న దైవ భక్తి మరొకరికి ఉండదని, యజ్ఞాలు, హోమాలు చేశారని చెబుతున్నారు. తిరుమలకు పోటీగా యాదాద్రిని పునర్ నిర్మించారు కూడా. కేసీఆర్ అంతటి హిందూ వ్యక్తి మరొకరు ఉండరని ఆ పార్టీ నేతలే ఒక్కోసారి కితాబు ఇచ్చిన సందర్భాలున్నాయి. ఇంత జరుగుతున్నా తిరుమల లడ్డూపై నోరు ఎత్తలేదు పెద్దాయన.లడ్డూ వ్యవహారంలో నోరెత్తితే హిందు ఓటు బ్యాంకు చేజారిపోతుందన్నది కారు పార్టీ అంచనా. అందుకే కారు పార్టీలోని నేతలెవరూ నోరు ఎత్తే సాహసం చేయలేదు. పైగా ఈ అంశాన్ని ప్రజల నుంచి డైవర్ట్ చేసేందుకు అమృత్ టెండర్ల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారట కేటీఆర్.తెలంగాణ ప్రజలు మాత్రం తిరుమలలో ఏం జరుగుతోందనే దానిపైనే ప్రధానంగా చర్చిస్తున్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం కేవలం వైసీపీకి మాత్రమే కాదు, బీఆర్ఎస్‌కు బాగానే దెబ్బ తగిలినట్టు పొలిటికల్ సర్కిల్స్‌లో నేతలు చర్చించుకుంటున్నారు.గతంలో చంద్రబాబు అరెస్ట్‌పై బీఆర్ఎస్ సైలెంట్‌గా ఉండటాన్ని కొన్నివర్గాల ప్రజలు గుర్తు చేస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మెజార్టీ సీట్లు కారు పార్టీ గెలుచుకున్నా, దాని ప్రభావం బీఆర్ఎస్‌కు బాగా పడిందని అంటున్నారు.

# కూల్చివేతలకు ముందు హైడ్రా సమాచారం ఇవ్వదా?

హైదరాబాద్,హైడ్రాతో విచిత్రమైన అనుభవాలు ఎదురవుతున్నాయి. హైడ్రా కారణంగా ఆస్తులు పోగొట్టుకున్న వారు తీవ్రమైన వ్యతిరేకతను వ్యక్తం చేస్తుంటే.. అందుకు భిన్నంగా చెరువులను చెరపట్టి.. దర్జాగా ఇళ్లు.. వాణిజ్య సముదాయాల్ని కట్టేసిన వారందరికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఈ మొత్తం ఎపిసోడ్ లో మరికొందరి పరిస్థితి ఇప్పుడు చర్చగా మారింది. కబ్జా చేసినోళ్లు.. లేదంటే నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్ టీఎల్.. బఫర్ జోన్ లలో ఏర్పాటు చేసిన వ్యాపార.. వాణిజ్య సముదాయాలకు చెందిన లీజుదారుల పరిస్థితి హాట్ టాపిక్ గా మారింది.హైడ్రా చర్యల కారణంగా స్థలయజమానికి జరిగే నష్టం ఒక ఎత్తు. తప్పు చేశారు కాబట్టి శిక్ష అనుభవిస్తున్నారని సరిపెట్టుకోవచ్చు. కానీ.. అద్దెకు తీసుకున్న పాపానికి కూల్చివేతల సందర్భంగా భారీ శిక్షపడటమే కాదు..జీవితంలో మళ్లీ కోలుకోవటానికి కూడా వీల్లేని రీతిలో నష్టపోవటాన్ని పలువురు తప్పు పడుతున్నారు. కూల్చివేతల సందర్భంగా సదరు స్థలాన్ని అద్దెకు తీసుకున్న వారి వేడుకోళ్లు.. వేదనలు అందరిని కదిలిస్తున్నాయి. తమకు టైం ఇస్తే.. తమ వస్తువుల్ని తీసేస్తామని.. ఖాళీ చేస్తామని చెబుతున్నా.. కూల్చివేతలు ఆగకుండా ముందుకు వెళుతున్నాయి.ఇలాంటి వీడియోలు చూసినప్పుడు మరీ ఇంత దారుణమా? అన్న భావన కలుగకమానదు. మరీ.. మానవత్వం అన్నది లేకుండా వ్యవహరించటం ఏమిటి? కాస్త ముందస్తు సమాచారం ఇచ్చేస్తే.. అందులోని సామాన్లు.. మెషిన్లు తీసే వీలుంటుంది కదా? అని ప్రశ్నిస్తున్నారు. ఆదివారం కుకట్ పల్లిలో నిర్వహించిన కూల్చివేతల్లో ఒక కిచెన్ తో పాటు.. ఫ్లెక్సీల ప్రింటింగ్ మెషిన్ యజమాని తీవ్రంగా నష్టపోయారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ కు సంబంధించి ఒక అత్యాధునిక మెషిన్ ను రూ.కోటి పెట్టి తీసుకొచ్చి ఈ మధ్యనే ఏర్పాటు చేశారని.. హైడ్రా కూల్చివేతల్లో పూర్తిగా నష్టపోయినట్లుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక.. తన కొడుకు ఏర్పాటు చేసిన హోటల్ కు సంబంధించిన సామాన్లు బయటకు తీసుకెళ్లేందుకుసమయం ఇవ్వకుండా



కూల్చేస్తున్నారంటూ ఒక మహిళ విలపించిన తీరు చాలామందిని అయ్యో అనేలా చేసింది.లీజుతీసుకున్న పాపానికి అంత భారీ మూల్యం చెల్లించాల్సిన అవసరం ఉందా? హైడ్రాకున్న అధికారాలతో కూల్చివేతలు ఖాయమైనప్పుడు.. అమాయకులు నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి కదా? అన్న మాట వినిపిస్తోంది. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. కూల్చివేతలకు ఒక రోజు ముందే తాము సమాచారం ఇస్తున్నామని.. అయినా వారు ఖాళీచేయటం లేదంటున్నారు.కుకట్ పల్లి ఎపిసోడ్ విషయానికి వస్తే.. శనివారమే సంబంధికులకు సమాచారం ఇచ్చామని.. వారు తమ సామాగ్రిని తొలగిస్తే సరిపోయేదంటున్నారు. తాము సమాచారం ఇచ్చినా ఖాళీ చేయకపోవటం లేదన్న అభిప్రాయాన్ని హైడ్రా అధికారులు వ్యక్తం చేస్తున్నారు. కూల్చివేతలకు రోజు ముందు సమాచారం ఇస్తే ఏం సరిపోతుందని.. కనీసం వారం ముందు ఇవ్వాలన్న మాటను చెబుతున్నారు. అదే జరిగితే.. కూల్చివేతలను ఏదోలా అడ్డుకుంటారని.. అది సాధ్యం కాదన్న అభిప్రాయాన్ని హైడ్రా అధికారి ఒకరు వ్యాఖ్యానించటం గమనార్హం.

# మేఘా అవినీతి ముసుగులో అధికారులు..!

హైదరాబాద్,బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో రూ.3 లక్షల కోట్ల తాగు, సాగు నీటి ప్రాజెక్ట్స్‌కు ప్లానింగ్ జరిగింది. వీటిలో ఎక్కువ ప్రాజెక్టుల కాంట్రాక్టులు మేఘా సంస్థకే దక్కాయి. అయితే, ప్రభుత్వ ఇంజినీర్లతో కుమ్మక్కయి అంచనాల పెంపులో కుట్రలు జరిగాయనేది ప్రధాన ఆరోపణ. దీని స్కెచ్ అంతా మేఘా సంస్థలోనే గీశారు. గతంలో ఈఎన్సీగా పని చేసి, తర్వాత మేఘా కంపెనీలో చేరిన వెంకట రామారావు ఇందులో కీలక పాత్ర పోషించాడు. ఆనాడు ఏం జరిగింది? డిజైన్లలో మార్పులు ఎలా జరిగాయి? అంచనాల పెంపు వెనుక దాగిన రాహస్యాలు ఏంటి? ఇలా అనేక డౌట్స్‌తో ప్రభుత్వ ఇంజినీర్లపై ఇప్పుడు ప్రశ్నల వర్షం కురిపిస్తోంది పీసీ ఘోష్ కమిషన్. కాళేశ్వరంలో జరిగిన అవకతవకలపై నిజానిజాలు రాబడుతోంది. కానీ, అధికారులు దాటవేత ధోరణిలో ఉండడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

నీళ్లు నములుతున్న అధికారులు

కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతోంది. తాజాగా క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్లు విచారణకు హాజరవ్వగా, వారిని ప్రశ్నించింది కమిషన్. మూడు బ్యారేజీలలో క్వాలిటీ కంట్రోల్ పాత్రపై ప్రశ్నల వర్షం కురిపించింది. బ్యారేజీల సైట్ విజిట్ ఎన్ని రోజులకొకసారి చేసేవారని అధికారులను అడిగింది. రెండు మూడు నెలలకొకసారి అంటూ ఒకరు, అసలు సైట్ విజిట్ చేయలేదని మరొకరు సమాధానం ఇచ్చారు. అన్నారం డిజైన్ సరిగ్గా లేదని, వరదకు తగ్గట్టుగా డిజైన్ చేయలేదని ఈఈ వెల్లడించారు. అంతకుముందు, తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్జ్ లేబొరేటరీకి చెందిన ఆరుగురు అధికారులను కమిషన్ విచారించింది. మూడు బ్యారేజీల కంటే ముందు మోడల్ స్టడీస్ కండక్ట్ చేశారా లేదా వంటి పలు అంశాలపై ప్రశ్నించింది. కానీ, జవాబులు దాటవేసే ధోరణితో ఉండడంతో కమిషన్ మండిపడుతోంది.

కుట్ర అంతా మేఘా సంస్థలోనే!

ప్రభుత్వ ప్రాజెక్ట్ అనగానే, గవర్నమెంట్ ఆఫీసుల్లో ముందస్తు పనులు మొదలుపెడతారు. డిజైన్ల తయారీ, ఇంకా ఇతర పనులకు ప్రిపరేషన్స్ ఉంటాయి. కానీ, కాళేశ్వరం పనులు అలా కాదు. కాంట్రాక్ట్ సంస్థ మేఘా ఆఫీసులో డిజైన్ల తయారీ జరిగింది. ప్రభుత్వ అధికారులను ప్రలోభపెట్టి, భయపెట్టి తమవైపు తిప్పుకున్నారు. ఉద్యోగాలను సైతం పీకేస్తామని చెప్పి, అంతా తమకు అనుకూలంగా మార్చేశారు. దీనిని కరెక్ట్‌గా ఎగ్జిక్యూట్ చేసింది వెంకట రామారావు, శ్రీనివాస్ రెడ్డి. వీళ్లిద్దరూ మేఘా కంపెనీలో చాలా కీలకం. తమకున్న పరిచయాలతో ఇంజినీర్లు తమకు అనుకూలంగా పని చేసేలా ప్లానింగ్ అంతా పక్కాగా అమలు పరిచారు.



వెంకట రామారావు మామూలోడు కాదు!

గతంలో ఈఎన్సీగా పని చేసిన వెంకట రామారావు, రిటైర్డ్ అయిన తర్వాత నవయుగ కంపెనీలో పని చేశాడు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో ఆ కంపెనీకి మేలు జరిగేలా టెండర్లను తయారు చేయించారనే అపవాదు ఉంది. తర్వాత కొన్నేళ్లకు నవయుగ నుంచి మేఘా కంపెనీలో జాయిన్ అయ్యాడు. భారీగా లబ్ధి చేకూర్చేలా అంచనాలను పెంచడంలో ఈయన దిట్ట. ఈయన చీఫ్ ఇంజనీర్‌గా ఉన్నప్పుడు పనిచేసిన వారు 80శాతం మంది తర్వాత ప్రధానమైన పోస్టుల్లో ఉండడంతో, వారందరిని నయానో, భయానో గుప్పిట్లో పెట్టుకుని, చెప్పింది చేసేలా పని కానిచ్చేశారు. డిజైన్లలో ఇష్టం వచ్చినట్టు మార్పులు చేయించారు. నూనె శ్రీధర్, వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు, హరి రామ్, అనిత, శ్రీధర్ దేశ్‌పాండే, ఇలా చాలామంది ఈయన చెప్పింది చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. అయితే, కొందరు కిందిస్థాయి ఇంజినీర్లకు ఏం తెలియకుండానే కథంతా నడిపించారని అంటున్నారు. వెంకట రామారావును విచారిస్తే, కాంట్రాక్టుల లోగుట్టు అంతా బయటపడుతుంది.

ఉద్యోగాలు వదిలేందుకు సిద్ధమయ్యారా?

ప్రాజెక్టుల్లో రివైజ్డ్ ఎస్టిమేషన్ పెంచేశారు. సాధారణంగా ఆలస్యం వల్ల అంచనాలు పెరుగుతాయి. కానీ, కాళేశ్వరంలో మాత్రం టైమ్‌కే పని చేసినా అంచనాలు పెరగడం వెనుక అనేక అనుమానాలున్నాయి. దాదాపు 258 సార్లు అంచనాలు పెంచారని, ఘోష్ కమిషన్ వివరాలు రాబడుతోంది. కమిషన్ దూకుడుతో కొంతమంది అధికారులు ఉద్యోగం వదిలి వెళ్లేందుకు రెడీగా ఉన్నట్టు అధికార వర్గాల్లో తెగ మాట్లాడుకుంటున్నారు. తరతరాలు తిన్నా తరగని సొమ్మును వెనకేసుకున్నారని, అందుకే ముందే ఉద్యోగాన్ని వదిలేందుకు ప్రిపేర్ అయినట్టు భావిస్తున్నారు.

# పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టని బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం..!



హైదరాబాద్,బీఆర్ఎస్ బలోపేతంపై ఆ పార్టీ అగ్రనాయకత్వం మీనమేషాలు లెక్కిస్తోందా? ఎమ్మెల్యేలు లేని చోట ఇన్‌చార్జుల నియామకంపై ఆసక్తి చూపకపోడానికి కారణమేంటి? ఇన్‌చార్జి పదవులు కావాలని స్థానిక నాయకత్వం పార్టీ వెంటపడుతున్నా ఎందుకు పట్టించుకోవట్లేదు.. సమర్థులు లేరనే భావనా ఇంకా టైం ఉందన్న ఆలోచనా ఇన్‌చార్జులు లేక.. తమ గోడు ఎవరితో చెప్పుకోవాలో తెలియక దిగువస్థాయిలో క్యాడర్ కకావికలమవుతున్నా, అధిష్టానంలో చలనం ఉండటం లేదన్న ప్రచారంలో నిజమెంత?

ఇన్‌చార్జుల నియామకంపై నిర్లక్ష్యం?

కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌తో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల స్థానంలో పార్టీ ఇన్‌చార్జుల నియామకంపై బీఆర్ఎస్ నిర్లక్ష్యం వహిస్తోందనే వాదన వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం అధికార పార్టీ ఆకర్షణతో 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసింది. వీరిలో కొందరు పార్లమెంట్ ఎన్నికలకు మందే పార్టీ వీడగా, మరికొందరు లోక్‌సభ ఫలితాలు వచ్చిన తర్వాత కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. అయితే మొత్తం పది మంది పార్టీ మారితే బీఆర్ఎస్ మాత్రం కేవలం ఒక్కచోట మాత్రమే ఇన్‌చార్జిని నియమించి మిగిలిన తొమ్మిది చోట్ల ఎవరికీ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పించకపోవడంతో క్యాడర్ గందరగోళానికి గురవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. స్థానిక ఎన్నికలు తరుముకొస్తున్న వేళ.. ఇన్‌చార్జుల నియామకంపై అధినాయకత్వం దృష్టి సారించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

ఇన్ చార్జులు లేక కార్యకర్తల ఇబ్బందులు..

మొత్తం 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినా.. వారి స్థానంలో ఇన్‌చార్జుల నియామకంపై ఎందుకు జాప్యం జరుగుతోందనే చర్చ ఎక్కువగా జరుగుతోంది. స్టేషన్ ఘన్‌పూర్‌లో మాజీ మంత్రి రాజయ్యకు ఇన్‌చార్జిగా నియమించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వలస వెళ్లిన భద్రాచలం, చేవెళ్ల, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, పటాన్‌చెరు, బాన్సువాడ, జగిత్యాల, గద్వాల నియోజకవర్గాలను మాత్రం వదిలేసిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నియోజకవర్గ బాధ్యతల కోసం పలువురు నేతలు పోటీ పడుతున్నా, అధిష్టానం మాత్రం ఎవరినీ పట్టించుకోవడం లేదంటున్నా రు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు.

మన్నె గోవర్ధన్, దాసోజు మధ్య పోటీ..

పార్టీ పట్టించుకోకపోవడం, అధికార పార్టీ నుంచి ఒత్తిడి పెరగడం, బీజేపీ కూడా ఆకర్షిస్తుండటంతో ఇన్‌చార్జులు లేని నియోజకవర్గాల్లో క్యాడర్ చెల్లాచెదురవుతున్నట్లు చెబుతున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మారి సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన విషయం తెలిసిందే.. నాగేందర్ బీఆర్ఎస్‌ను వీడి దాదాపు ఆర్నెల్లు అవుతున్నా, ఇంతవరకు ఆ నియోజకవర్గంలో ఇన్‌చార్జిని నియమించలేదు. ఖైరతాబాద్ ఇన్‌చార్జి పోస్టును సీనియర్ నేత మన్నే గోవర్ధన్ ఆశిస్తున్నారు. ఆయనకు పోటీగా మరో సీనియర్ నేత దాసోజు శ్రవణ్ కూడా రంగంలోకి దిగడంతో అధిష్టానం ఎటూ తేల్చుకోలేకపోతుందంటున్నారు. ఇదే సమయంలో ఎటువంటి పోటీ లేని నియోజకవర్గాలపైనా నిర్ణయం తీసుకోకపోవడమే క్యాడర్‌ను అసంతృప్తికి గురిచేస్తోందని చెబుతున్నారు.

ఇన్‌చార్జి పదవి ఎవరికి ఇవ్వాలనే విషయమై తర్జనభర్జన..

నగరంలోని కీలక నియోజకవర్గమైన రాజేంద్రనగర్‌లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కండువా మార్చేశారు. ఆయన స్థానంలో కార్తీక్ రెడ్డిని ఇన్‌చార్జ చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. కానీ, అధిష్టానం ఆ నియోజకవర్గంపై ఎలాంటి ఫోకస్ చేయలేదని చెబుతున్నారు. ఇదే సమయంలో చేవెళ్లలోనూ సరైన నేత కోసం అన్వేషణ కొనసాగుతోందని చెబుతున్నారు. ఈ నియోజకవర్గంలో ఇన్‌చార్జి పదవి కోసం చటారి దశరథ్, దేశమల్ల ఆంజనేయుల, నారాయణ పోటీ పడుతున్నారు. కానీ, అధిష్టానం మాత్రం ఎవరికి ఇన్‌చార్జి ఇవ్వాలనే విషయంపై కనీసం దృష్టి పెట్టలేదంటున్నారు. ఇదే సమయంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీతో పాటు ఆ నియోజకవర్గానికి చెందిన కీలక నేతలు జగదీశ్వర్ గౌడ్, నాగేందర్ యాదవ్ బీఆర్ఎస్‌ను వీడారు. దీంతో ఆ నియోజవర్గంలో ఎవరికి ఇన్‌చార్జి ఇవ్వాలనే విషయమై బీఆర్ఎస్ తర్జనభర్జన పడుతోందని చెబుతున్నారు.

ఆ నియోజవర్గంలో ఇన్‌చార్జి నియామకం బీఆర్ఎస్‌కు అగ్ని పరీక్షే..

ఇదే విధంగా గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పార్టీ వీడగా, ఈ నియోజవర్గంలోనూ ఇన్‌చార్జి నియామకం బీఆర్ఎస్‌కు అగ్ని పరీక్ష మారిందనే టాక్ వినిపిస్తోంది. గద్వాలలో ఎమ్మెల్యేతోపాటు జడ్పీ మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య కాంగ్రెస్‌లోకి వెళ్లారు. దీంతో ఇక్కడ మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు కుటుంబ సభ్యుడైన హనుమంతు నాయుడు పేరు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్థానంలో ఇన్‌చార్జిగా తనను నియమించాలని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కోరుతుండగా, బీఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి కోసం వేచి చూస్తోందని చెబుతున్నారు. ఏనుగు రవీందర్‌రెడ్డి సొంత నియోజకవర్గం ఎల్లారెడ్డి కాగా, గత ఎన్నికల్లో బాన్సువాడ టికెట్ ఇచ్చింది కాంగ్రెస్. దీంతో ఆయనను మళ్లీ పార్టీలోకి తీసుకుని ఆ రెండు నియోజకవర్గాల్లో ఎక్కడో ఓ చోట ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించాలని చూస్తోందట బీఆర్ఎస్.

పెద్ద దిక్కు లేక క్యాడర్ చెల్లాచెదురవుతున్నట్లు సమాచారం..

అదేవిధంగా జగిత్యాలలోనూ ఇంతవరకు ఎవరికీ ఇన్‌చార్జి పదవి ఇవ్వలేదు. తాత్కాలికంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ నియోజకవర్గ బాధ్యతలు చూస్తున్నా, ఎమ్మెల్సీ కవిత సూచనలతో ఇక్కడ కొత్తవారిని తెరపైకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయంటున్నారు. ఐతే ఈ ప్రయత్నాలు ఎప్పటికి కొలిక్కి వస్తాయో చెప్పలేమంటున్నారు. ఇలా బీఆర్ఎస్‌ను వీడిన పది మంది ఎమ్మెల్యేల స్థానంలో ఇన్‌చార్జులు లేక పార్టీలో గందరగోళం ఏర్పడిందనే టాక్ వినిపిస్తోంది. మరి బీఆర్ఎస్ అధిష్టానం ఎప్పుడు ఇన్‌చార్జి నియామకాలను పూర్తి చేస్తుందో చూడాల్సివుంది.

# స్మృతి ఇరానీకి పగ్గాలు అప్పగించనున్న బీజేపీ



న్యూఢిల్లీ,లిక్కర్ కేసులో అరెస్టయిన సీఎం అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ విడుదలయ్యాక సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాజాగా కొత్త ముఖ్యమంత్రిగా అతిషి ప్రమాణ స్వీకారం చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ మధ్య గట్టి పోటీ ఉండనుంది. వచ్చే ఎన్నికల తన నిజాయతీని నిరూపించుకొని మళ్లీ సీఎం అవుతానని కేజ్రీవాల్ ఇప్పటికే ప్రకటన చేశారు. మరోవైపు బీజేపీ కూడా ఈ ఎన్నికల్లో ఆప్‌ను గద్దె దించి అధికారంలోకి రావాలని తమ వ్యూహాలకు పదును పెడుతోంది. తమ వ్యూహాల్లో భాగంగానే మాజీ కేంద్రమంత్రి స్మృతి ఇరానీని ఢిల్లీ సీఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఢిల్లీ సభ్యత్వ బాధ్యతలను ఆమెకు అప్పగించిన బీజేపీ.. మరిన్ని బాధ్యతలు కట్టబెట్టాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2015లో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి పోటీ ఇచ్చేందుకు బీజేపీ మాజీ ఐపీఎస్ కిరణ్‌బేడిని సీఎంగా ప్రకటించి ఎన్నికల బరిలోకి దిగింది. ఈ ఎన్నికల్లో కిరణ్‌బేడీ ఏమాత్రం ప్రభావం చూపించలేదు. 70 స్థానాలకు గానూ బీజేపీ 3 స్థానాల్లోనే గెలిచింది. ఆ తర్వాత 2020 ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండగానే బీజేపీ బరిలోకి దిగింది. ఈ ఎన్నికల్లో కూడా బీజేపీకి ఎదురుదెబ్బే తగిలింది. కేవలం 8 సీట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కానీ 2019,2024 పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం ఏడింటికి ఏడు ఎంపీ స్థానాల్లో బీజేపీ గెలిచింది. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బోల్తా పడుతోంది. ఈ క్రమంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు అధికారం ఇవ్వకూడదని గట్టి పట్టుదలతో ఉంది కమలం పార్టీ. ఈ క్రమంలోనే స్మృతి ఇరానీని ఢిల్లీ రాజకీయాల్లో యాక్టివ్ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ బీజేపీకి చెందిన 14 జిల్లా యూనిట్లలో ఏడింటికి సభ్యత్వ నమోదు బాధ్యతలను ఆమెకు కట్టబెట్టింది. అంతేకాదు సెప్టెంబర్ 2 నుంచి స్మృతి ఇరాని ఢిల్లీలోని ప్రతి వార్డులో విస్తృతంగా పర్యటిస్తున్నారు. పార్టీని బలోపేతం చేయడంపై ఆమె ప్రత్యేక దృష్టి సారించారు. దక్షిణ ఢిల్లీలో ఇప్పటికే ఆమె ఒక ఇంటిని కూడా కొనుగోలు చేశారని పార్టీ అంతర్గత వర్గాలు చెబుతున్నాయి. గత ఎన్నికల్లో అమేథీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీలాల్ శర్మ చేతిలో ఆమె ఓడిపోయారు. ఆ తర్వాత ఆమె ఎక్కడా కూడా కనిపించలేదు. అయితే తాజాగా ఆమెకు ఢిల్లీ బాధ్యతలు అప్పగించడంపై రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది. మరోవైపు ఢిల్లీలో ఇప్పటికే బీజేపీ తరఫున దివంగత నేత సుష్మా స్వరాజ్ కుమార్తె, ఎంపీ బాసూరీ స్వరాజ్ యాక్టివ్‌గా ఉన్నా కూడా ఆమె తొలిసారిగా ఎంపీగా ఎన్నికయ్యారు. ఆమెతో సహా ఎంపీలు ప్రదీప్ ఖండేల్‌వాల్, మనోజ్ తివారీ, కామజీత షెరావత్, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా వంటి సీనియర్లు సీఎం ముఖాలుగా ఉన్నారు. కానీ వాక్‌చాతుర్యం, గాంధీ కుటుంబ వ్యతిరేక భావాజాలమున్న స్మృతి ఇరానీనే సరైన మార్గమని బీజేపీ భావిస్తోంది. అంతేకాదు ఆప్ కొత్త సీఎం అతిషీని ఎదుర్కొనేందుకు స్మృతి ఇరానీనే సరిగ్గా సరిపోతారనే ప్రచారం నడుస్తోంది. ఇందులో భాగంగానే ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహించే బాధ్యతను ఆమెకు అప్పగించే అవకాశాలున్నాయని రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

# జీఎస్‌టీ పై 25న మంత్రుల ప్యానల్ భేటీ !

హైదరాబాద్,జీఎస్‌టీ రేట్ల హేతుబద్ధీకరణపై మంత్రుల బృందం సెప్టెంబర్ 25న సమావేశం కానుంది. పన్ను శ్లాబ్‌లు, రేట్ల సర్దుబాటుపై చర్చించనుంది. రేట్ల హేతుబద్ధీకరణపై ఈ సమావేశం సెప్టెంబర్ 25న గోవాలో జరగనుందని ఓ అధికారి తెలిపారు. బీహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఆధ్వర్యంలోని ఆరుగురు సభ్యుల బృందం చివరిసారిగా ఆగస్టు 22న సమావేశమైంది.సెప్టెంబర్ 9న జీఎస్‌టీ కౌన్సిల్‌కు నివేదికను సమర్పించింది. కొన్ని వస్తువులపై పన్ను రేటు మార్పును విశ్లేషించడానికి, మరింత డేటాను సేకరించే బాధ్యతలను కేంద్రం–రాష్ట్రాలకు చెందిన పన్ను అధికారులకు ఫిట్‌మెంట్ కమిటీ బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం, వస్తుసేవల పన్ను నాలుగంచెల్లో 5, 12, 18, 28 శాతం శ్లాబ్‌లను కలిగివుంది.12, 18 శాతం పన్ను శ్లాబుల విలీనంపై చర్చలు జరిగినా ఇంతవరకు ఏమీ ప్రతిపాదించలేదు. సగటు జీఎస్టీ రేటు దాదాపు 12 శాతంగా ఉంది. ఇది ఆదాయ తటస్థ రేటు 15.3 శాతం కంటే దిగువకు పడిపోయింది. దీంతో




జీఎస్టీ రేటు హేతుబద్ధీకరణపై చర్చలు ప్రారంభించాల్సిన అవసరం ఏర్పడింది.పశ్చిమ బెంగాల్, కర్ణాటక వంటి రాష్ట్రాలు జీఎస్‌టీ శ్లాబ్‌లలో క్రమబద్ధీకరణకు సానుకూలంగా లేవు. పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి చంద్రిమా భట్టాచార్య ఆగస్టు సమావేశంలో ఇదే విషయాన్ని నొక్కిచెప్పారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com